జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు అలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 310 | హైదరాబాద్, ఆగష్టు 31 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

### ఇబ్రహీంపట్నం కు.ని. ఘటనలో..

# నిర్లక్ష్యం ఎవరిదీ?

## పరిహారం సమస్యకు పరిష్కారమా?




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నాలుగురు మహిళలు మృతి చెందిన ఘటన సంచలనం అయింది. ఈ ఘటనకు నివారణ చర్యలు చేపట్టిన తెలంగాణ వైద్యశాఖ తప్పడగువేసిందా? అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విచారణకు ఆదేశించాం..మరో వారం రోజుల్లో విచారణ పూర్తవుతుందని చెప్పిన వైద్యశాఖ ఉన్నాతాధికారులు ఆసుపత్రి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకుంది. ఆయనపై శాశ్వతంగా అనర్హత వేటువేశారు. కొందరు డాక్టర్లను తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల పరిహారం ప్రకటించడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించడం చేశారు. ఇదంతా చూస్తుంటే తప్పు జరిగిన మూలాలు గుర్తించి, మరోసారి అలాంటి విషాద ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం కంటే తప్పును పరిహారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాంపులతో మాఫీ చేస్తున్నారా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆసుపత్రి పేరు చెబితే హడల్

ఇబ్రహీపట్నం ప్రభుత్వాసుపత్రిలో వైద్యం కోసం వెళ్లినప్పుడు అక్కడ వైద్యసిబ్బంది వ్యవహరించే తీరుపై రోగులకు చిర్కెత్తుకురావడం సర్వసాధారణం. ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్ల వికటించి నలుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు అనే విషయం వెలుగుచూసిన తరువాత కూడా అక్కడ పరిస్థితిలో మార్పురాలేదు. పాముకాటుతో ఓ మహిళ అదే ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రికి వెళ్తే.. విషం శరీరంలోకి సోకకుండా వైద్యం అందించాల్సిన వైద్యులు, బాధిత మహిళను రెండు గంటల పాటు ఆసుపత్రిలోనే పడిగాపులు పడేలా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని బాధితులు అంటున్నారు.

## వలస చట్టాలపై మోడీ సర్కార్ ఫోకస్..

### సంచలనాత్మక మార్పులకు శ్రీకారం.. తాజాగా నౌకాదళంలో..



ఢిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి.. భారతదేశ విశిష్టతను నలుదిక్కులా వ్యాపించేలా పక్కా ప్రణాళికలతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీనికోసం ఆత్మనిర్భర్ భారత్ లాంటి నినాదాలతో.. దేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగ్రామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నారు. ఇప్పటికే.. రక్షణ రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన మోడీ సర్కార్.. నావికాదళంలో మరో మార్పునకు సిద్ధమవుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ.. పేర్కొన్నట్లుగానే వలసవాద చరిత్రకు బ్రేక్ వేసేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం అనంతరం కూడా బ్రిటిష్ వలసవాద చట్టాలు మనదేశంలో కొనసాగుతున్నాయి. అయితే.. వీటిని రూపుమాపి.. మన రాజ్యాంగానికి అనుగుణంగా, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింభించేలా సరికొత్త నిర్ణయాలను తీసుకొని మోడీ సర్కార్ నూతన చరిత్రను సృష్టిస్తోంది. వలస వారసత్వాన్ని విడనాడడంపై మోదీ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతోంది. దీనిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 2, 2022న కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో మొదటి స్వదేశీ విమాన వాహక నౌక %×చీూ% విక్రాంత్‌ను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వలసవాద చిహ్నాన్ని తొలగించి సుసంపన్నమైన భారతీయ సముద్ర వారసత్వానికి తగినట్లుగా కొత్త నౌకాదళ చిహ్నాన్ని ప్రధానమంత్రి ఆవిష్కరించనున్నారు. ప్రస్తుత నౌకాదళ చిహ్నాం సెయింట్ జార్జ్ క్రాస్ (శిలువ ఆకారం)తో ఉంటుంది. నాలుగు ఎర్రని స్ట్రైప్స్‌తో.. ఎడమ వైపున పైన మన దేశ జెండా, స్ట్రైప్స్ మధ్యలో జాతీయ చిహ్నాం ఉంటుంది. అయితే.. దీనిని స్వాతంత్ర్యానికి ముందు.. స్వాతంత్ర్యానికి తరువాత పలుమార్లు మార్పులు చేశారు. 1950 తర్వాత నౌకాదళ చిహ్నాం మార్పు రావడం ఇది నాలుగోసారి. అంతకుముందు 2004లో మార్పు చేశారు. కొత్త నౌకాదళ చిహ్నాం.. భారతీయ నౌకాదళం ఖ్యాతిని మరింత పెంచేలా రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే.. వలసవాదాన్ని రూపుమాపుతూ.. భారతదేశ ఖ్యాతికి అనుగుణంగా దీన్ని రూపొందించినట్లు పేర్కొంటున్నారు. నౌకాదళ చిహ్నానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్



హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా.. భక్తిశ్రద్ధలతో హిందువులు గణనాథుడిని ఆరాధిస్తారని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

## కామన్ వెల్త్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: కామన్వెల్త్ గేమ్స్ లో పతకాల పట్టికలో తెలంగాణ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచిందని క్రీడా, ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందన్నారు. ఒలింపిక్స్ లో మరిన్ని పతకాలు తీసుకరావాలని క్రీడాకారులకు సూచించారు. ప్రోత్సాహిస్తే వారు రాణిస్తారని చెప్పారు. నాంపల్లిలోని కార్యాలయంలో కామన్వెల్త్ గేమ్స్ లో అద్భుతమైన ప్రతిభను కనబరచిన కుమారి నిక్కత్ జరీన్ (బాక్సింగ్), హుసాముద్దీన్ (బాక్సింగ్) క్రీడాకారిణి కుమారి ఇషా సింగ్ (షూటింగ్)లను మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. **(మిగతా 2లో..)**



**పాఠకులకు ప్రకటనకర్తలకు శ్రేయోబిలాషులకు**

**వినాయకచవితి శుభాకాంక్షలు**

**వినాయకచవితి సందర్భంగా**

**నేడు మా కార్యాలయం సెలవు.**

**కావున 1-9-2022 గురువారం సంచిక వెలువడదు.**

**పున: దర్శనం 2-9-2022**

**....ఎడిటర్**

## సెప్టెంబర్ 3న టీఆర్ఎస్ఎల్పీ సమావేశం

హైదరాబాద్ : సెప్టెంబర్ 3న తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగనున్నది. అనంతరం అదే రోజు టీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు తెలంగాణ భవన్‌లో భేటీ జరుగనున్నది. టీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ అధ్యక్షతన సాగే ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీలు సైతం పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతనంగా అమలు చేస్తున్న పెన్షన్లు, గిరిజనులకు పోడు భూములు తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

## రాష్ట్రంలో విద్యుత్ కోతలు సృష్టించేందుకు కుట్ర



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వంపై మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దురుద్దేశంతో విద్యుత్ ఉత్తర్వులు జారీ చేసిందని ఆరోపించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. తెలంగాణ లో విద్యుత్ కోతలు రావాలని కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా కేంద్ర ఉత్తర్వులు ఉన్నాయన్నారు. అందుబాటులో ఉన్న వనరులతో దేశం మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వొచ్చని కేసీఆర్ చెప్పడం బీజేపీ కి రుచించడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాన్ని కేసీఆర్ దేశ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతారన్నారు. తెలంగాణకు రూ.12,941 కోట్లు రావాలని చెబుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్ర వాదనలు వినకుండా ఆంధ్ర వాదనలు విని కేంద్ర ఏకపక్ష ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. విద్యుత్ రంగంలో బీజేపీ సాధించలేని విజయాన్ని తెలంగాణ సాధించిందనే అక్కసుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఏడాది కాలంగా తెలంగాణ విద్యుత్ సంస్థలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ వైఫల్యాల పై కేసీఆర్ ప్రశ్నిస్తునందునే తెలంగాణని టార్గెట్ చేస్తున్నారన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యాలయంలో కార్యదర్శి ఉమర్ జలీల్ మంగళ వారం సాయంత్రం ఫస్టియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను రిలీజ్ చేశారు. జనరల్ కోర్సుల్లో 67.72 శాతం ఉత్తీర్ణత సాధించగా, వొకేషనల్ కోర్సుల్లో 57.28 శాతం ఉత్తీర్ణత సాధించారు. జనరల్ కోర్సు పరీక్షలకు 2,20,456 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,49,285 మంది పాసయ్యారు.ఇక.. వొకేషన్ కోర్సు పరీక్షలకు 18,955 మంది హాజరు కాగా, 10,858 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల కోసం www.tsbie.cgg.gov.inఅనే వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.




## వినాయక నవరాత్రోత్సవాలకు.. హైదరాబాద్ సిటీ ముస్తాబు



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో వినాయకచవితి సందడి మొదలైంది. ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ దాకా నిర్వహించే నవరాత్రోత్సవాలకు నగర ప్రజలు సిద్ధమవుతున్నారు. వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించడానికి నగరవ్యాప్తంగా వేలసంఖ్యలో మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం నుంచే నవరాత్రోత్సవాలు ప్రారంభం కానుండడంతో నిర్వాహకులు దాదాపు పనులు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే చాలామంది తమకు నచ్చిన వినాయక ప్రతిమలను కొనుగోలు చేసుకున్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడానికి హెచ్‌ఎండీఏతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తుండగా, మరో వైపు అందమైన రంగులతో ముస్తాబు చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు సైతం భారీగానే డిమాండ్ ఉంది. విగ్రహాల కొనుగోలుకు కేవలం హైదరాబాద్ వాసులే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న కొనుగోలుదారులతో నగరం సందడిగా మారింది. ప్రధానంగా దూల్‌పేట, ఎల్‌బీనగర్, నాగోల్, ఉప్పల్, మియాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో సందడి పెరిగింది.ఇదిలా ఉండగా మరోవైపు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడానికి వర్షం వచ్చినా ఇబ్బందులు లేకుండా ఉండేలా నిర్వాహకులు మండపాలను ఏర్పాటు చేశారు. విద్యత్ వెలుగుల కోసం చాలామంది ఆయా ప్రాంతాలకు చెందిన విద్యుత్ అధికారులను సంప్రదిస్తు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటున్నారు.

# గోపాలపురం బాధితులకు న్యాయం చెయ్యాలి

## మట్టుపల్లి సుబ్బారాయుడు, భీమ్ రక్ష పెడరేషన్ వ్యవస్థాపకులు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె) జాతీయ అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి మాన్యశ్రీ రామ్ దాస్ అథావలె దృష్టికి. అంబెడ్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం (మం) గోపాలపురం లో అన్నపూర్ణ పాస్ట్ ఫుడ్ సెంటర్ నందు పేపర్ ప్లేట్స్ పై అంబెడ్కర్ ఫోటో ను ముద్రించి అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సోషల్ జస్టిస్ మినిస్టర్ రామ్ దాస్ అతవలె కి వినతిపత్రం ఇచ్చినట్లు మట్టుపల్లి సుబ్బారాయుడు తెలియచేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె) జాతీయ అధ్యక్షులు మరియు సోషల్ జస్టిస్ మినిస్టర్ మాన్య శ్రీ రామ్ దాస్ అథావలె గారు మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె) జాతీయ ఉపాధ్యక్షులు మరియు సౌత్ ఇండియా అధ్యక్షులు డా " వెంకటస్వామి గారు 29 - 08 - 22 వ తేది స్నేహ టి వి. ప్రజా పాలన మాస్టర్ కి అంబెడ్కర్ చానల్ వార్షికోత్సవం సందర్బంగా హైదరాబాద్ కి రావటం జరిగిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా అధ్యక్షులు డా" వెంకటస్వామి . ప్రధాన కార్యదర్శి మట్టుపల్లి సుబ్బారాయుడు మాల మాహనాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య తెలంగాణ మాల మాహనాడు రాష్ట అధ్యక్షులు భూర్గుల వెంకటేశ్వర్లు. కేంద్ర మంత్రి మాన్యశ్రీ రామ్ దాస్ అథావలె కి ఎస్సి వర్గీకరణ ను పార్లమెంట్ లో అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తూ అంబెడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం (మం) గోపాలపురం లో అన్నపూర్ణ పాస్ట్ ఫుడ్ సెంటర్ లో తిని పడవేసే ఎంగిలి ప్లెట్స్ పై భారత రాజ్యాంగం నిర్మాత డా " బాబా సాహెబ్ అంబెడ్కర్ ఫోటో ను ముద్రించి అవమానించిన నిందులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రశ్నించిన 18 ఎస్సి యువకులపై పెట్టిన తప్పుడు కేసులను ప్రభుత్వం ప్రత్యేక జి. ఓ ద్వారా రద్దుచేయాలని కోరారు. తెలుగు రెండు రాష్ట్ర లలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంక్షేమ ల పై విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మల్లు రవి.

మల్లు బట్టి విక్రమార్కు గార్ల అన్నయ్య మల్లు ఆనంతరాములు గారి అబ్బాయి మల్లు శివరాం మాల మాహనాడు నాయకుల సమక్షం లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె) లో త్వరలో బాధ్యతలు తీసుకొనున్నట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు రామ్ దాస్ అథావలె కి. సౌత్ ఇండియా అధ్యక్షులు డా" వెంకటస్వామి కి మట్టుపల్లి సుబ్బారాయుడు తెలియచేసారుఆర్ పి ఐ నాయకులు లఘుమయ్యా (కర్ణాటక) శ్రవణ్ కుమార్ భీమ్ రక్ష పెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. జి. రవికుమార్ మాల మాహనాడు నాయకులు ఆర్ పి ఐ సౌత్ ఇండియా అధ్యక్షులు డా " వెంకటస్వామి గారితో ప్రత్యేకంగా భేటి అయి తెలంగాణలో ఎస్సి సంక్షేమ నిధుల పై దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లాలని కొరినట్లు తెలియ చేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె) నూతన జిల్లా ల కమిటీలు ఏర్పటు చేసి తదనంతరం రాష్ట్ర కమిటీ ని ఏర్పటు చేయాలని పార్టీ శ్రేణులకు పార్టీ జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చినట్లు మట్టుపల్లి సుబ్బారాయుడు తెలియ చేశారు. క్యాన్సర్ ని జయించి తిరిగి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ను తెలుగు రెండు రాష్టలలో బలోపితం చేసి రాబోయే ఎన్నికలలో కనీసం కొన్ని స్థానాలనైన కైవసం చేసుకుంటామని పార్టీ జాతీయ అధ్యక్షులు రామ్ దాస్ అథావలె గారికి పార్టీ సౌత్ ఇండియా అధ్యక్షులు డా " వెంకటస్వామి గారికి మట్టుపల్లి సుబ్బారాయుడు హామీ ఇచ్చారు .

## క్రీడాకారులకు సన్మానం



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోందని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను త్వరలోనే సీఎం కేసీఆర్ పరిష్కరిస్తారన్నారు. దేశాన్ని విచ్చిన్నం చేయడానికి రాష్ట్రంలో అల్లకల్లోలాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి కుట్రలు చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులను తెలంగాణ ఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్. ఎం. హుస్సేని ముజీబ్ సన్మానించారు. హైదరాబాద్ శాఖ అసోసియేషన్ తరపున నిక్కత్ జరీన్ కు రూ. 3 లక్షలు హుసాముద్దీన్ కి రూ. 2 లక్షలు కుమారి ఇషా సింగ్ కు రూ. 2 లక్షల చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, స్పోర్ట్స్ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కొత్త ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఆగస్టు30 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్ర సర్కిల్లో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,బోధకాలు వ్యాధిగ్రస్తులు వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు 1883 , ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కు చెందిన 2140 మంది మొత్తం 4023 మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారులు అర్హులుగా గుర్తించి డివిజన్కు పది మంది చొప్పున 100 మందికి ఆసరా పెన్షన్ కార్డులను అధికారులు ,కార్పొరేటర్లతో కలిసి పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉప్పల్, కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి,శంకర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్ రావు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా జి. సుబ్బారాయుడు**

మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 30, ప్రజాపాలన :జాతీయ ఆరోగ్య సంస్థ క్రింద బస్తీ దవాఖానాలో 1 స్టాఫ్ నర్స్, 1 సహాయక సిబ్బంది నియామక ప్రక్రియకు సంబంధించినప్రాథమిక జాబితా మంచిర్యాల జిల్లా అధికారిక వెబ్సైట్లో పొందుపర్చడంతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సుబ్బారాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ప్రాథమిక జాబితాపై ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు సాయంత్రం 5 గం? ల లోగా కార్యాలయ పని వేళలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వ్రాతపూర్వకంగా తగిన ధృవపత్రాలు జతచేసి సమర్పించాలని, గడువు ముగిసిన పిమ్మట ఫిర్యాదులు పరిగణలోకి తీసుకోబడవని తెలిపారు.

## రోటరీ క్లబ్ ఎలగందల ఫోర్ట్ అధ్వర్యం లో వృద్దులకు పళ్ళు, పంపిణి




కరీంనగర్ ఆగస్టు 30 ప్రజాపాలన :రోటరీ క్లబ్ ఎలగందల ఫోర్ట్ అధ్వర్యం లో నగరం లోని వీరబ్రహ్మేంద్ర అనాథాశ్రమం లో రోటరీ జిల్లా ఏరియా చైర్మెన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రం రాజారెడ్డి, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పన్యాల రామలింగేశ్వర్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్ రావు వృద్దులకు పళ్ళు నిత్యవసర సరకులు అందజేశారు. వృద్దులు రోజు రోజుకు చేత కాకుండా ఉంటారని, వారిని ఈ వయసుస్సులో ఆదుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని అసోసియేషన్ అధ్యక్షుడు రాజారెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో రోటేరియన్స్ వెంకటేశ్వర్, సాయిమణిదీప్ గుర్రం సంజీవరెడ్డి టి. శ్రీనివాస రాజు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో రాజకీయ పునరేకీకరణ జరుగుతుంది: కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ



మధిర ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడు మల్లారం గ్రామంలో మంత్రి ఆధ్వర్యంలో బీజేపీలు చేరికలు కేంద్ర సహకార మరియు ఈషాన్య రాష్ట్రల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి బి. ఎల్ వర్మ అన్నారు. బీజేపీ జాతీయ ప్రవాస్ యోజన లో భాగంగా జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి మల్లవరం గ్రామం లో పర్యటించారు. ఈ సందర్బంగా బీజేపీ పార్టీ లో ఏలూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామం నుండి పార్టీ లో చేరారు. వారిని పార్టీ కండువాలతో సాధారముగా ఆహ్వానించిన మంత్రి బి. ఎల్ వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వం వాటిని సరిగా అమలు చేయడము లేదని, అభివృద్ధి కోసం నిధులు ఇస్తే దారి మళ్లీస్తున్నదని ఆరోపించారు. నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలు తెలంగాణ లో సక్రమంగా అమలు కావాలంటే తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి రావాలాన్నారు.తెలంగాణ లో అవినీతి తో కూడిన గూండా రాజ్యం నడుస్తుంది అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం పురోగతి సాధిస్తున్నదని అందుకే రెండవ సారి కేంద్రం లో 303 లోక్ సభ సీట్ల తో అధికారం లోకి వచ్చిందని, అయితే తెలంగాణ ఈసారి అధికారం లోకి రావడం ద్వారా డబల్ ఇంజెన్ స్పీడ్ తో అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు.అందుకే ప్రజలు బీజేపీ లో వివిధ పార్టీల్లోనుండి చేరుతున్నారని అన్నారు. ప్రతి నెల ఖమ్మం జిల్లా లో పర్యటిస్తానని కార్యకర్తల కు అందుబాటులో వుంటూ పార్టీ ఈ పార్లమెంట్ లో బలోపేతం కు కృషి చేస్తానని బి. ఎల్ వర్మ అన్నారుఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,జిల్లా ఇంచార్జి కడకంచి రమేష్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శులు రుద్ర ప్రతీప్, నున్న రవి, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్, రూరల్ ఇంచార్జి రామిశెట్టి నాగేశ్వరావు,%అఘితీ% మురళీకృష్ణరెడ్డి, శివరాజు సుమంత్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు,బిజెపి నాయకులు రామ యోగేశ్వరావు,మాదిరాజు సాయిరామ్, రామకృష్ణ,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.బిజెపి పార్టీ లో చేరిన వారు సిపిఐ పార్టీ నుండి వనమా రామకృష్ణ, వనమా ఝాన్సీ, ఏలూరు హనుమంతరావు, ఏలూరు సుకన్య, అరిగేలా పాంటింగ్, వనమా లక్ష్మి తులాసమ్మ, సంపసల వెంకటనారి, బానోత్ వినోద్, చావా సరిజిని, చావా అవినాష్, చావా ధనలక్ష్మి, లక్ష్మణ్, ఏలూరు కృష్ణప్రసాద్, ఏలూరు కృష్ణారావు, ఏలూరి సుజాత, ఏలూరు సుగుణమ్మ తదితరులు బిజెపి లో చేరినారు.

## నిర్ణీత గడువులోగా లక్ష్యాలను సాధించాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు30, ప్రజాపాలన:కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలను రైస్ మిల్లర్లు నకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన కస్టమ్ మిల్లింగ్ బియ్యం రబీ, ఖరీఫ్ లో 2021-22 సంవత్సరానికి గాను 48 వేల 829 మెట్రిక్ టన్నులకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ఆహార భద్రత సంస్థ, పౌర సరఫరాల శాఖలకు కేటాయించిన బియ్యంను తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. గోదాములలో నిల్వ ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం సంబంధిత స్టాక్ రిజిస్టర్ను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మిల్లర్లకు అవసరమైన మేరకు గన్నీ సంచులను అందించాలని, కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరా అధికారులను ఆదేశించారు. మిల్లర్లు బాయిల్డ్ రైస్ తరలింపు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు గాను రైస్ మిల్లర్లు 2021-22 కేటాయించిన లక్ష్యాలను రైస్ మిల్లర్ల యూనియన్ ప్రతినిధులతో సంప్రదించి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్కుమార్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సంచరిస్తున్న మావోయిస్టులు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు30 (ప్రజాపాలన, ప్రతినిది) : జిల్లాలో గత కొద్ది రోజులుగా మావోయిస్టులు సంచరిస్తున్న నేపథ్యంలో మావోయిస్టుల వివరాలతో కూడిన పోస్టర్లని మంగళవారం ఎస్పి కే సురేష్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టుల ఒక్క తలపై రూ 5 లక్షల నుండి, 20 లక్షల నగదు బహుమతిని ప్రకటించామన్నారు. 1) బండి ప్రకాష్ అలియాస్ ప్రభాస్ రూ 20లక్షలు,2) మైలవరపు ఆడేళ్ళు ఆలియాస్ భాస్కర్ 20లక్షలు,3) కంతి లింగవ్వ అలియాస్ అనిత 5 లక్షలు,4) వర్గీస్ మడే 20 లక్షలు,5) కుంజం మనీష్ 5లక్షలు,6) చెన్నూరు శ్రీను, హరీష్ 5 లక్షలు,7) రోషన్ 5 లక్షలు,8) నందు, వికాస్ 5 లక్షలు, 9)మడావి మీనా 5 లక్షలు,10) సంగీత 5 లక్షలు, ఈ మావోయిస్టుల గురించి ఎవరైనా సమాచారం తెలియజేసే వారికి అయినా తెలిపిన విధంగా నగదు బహుమతి ఇవ్వబడుతుందన్నారు. సమాచారం తెలిసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లు ఆసిఫాబాద్ ఎస్పి 8332801100, అదనపు ఎస్పీ 8333986921, డి.ఎస్పి 8333986924, ఈ ఫోన్ నెంబర్స్ కి కాల్ చేసి సమాచారం అందించవచ్చని అన్నారు. లేదా 100 కి కాల్ చేసి తెలియజేయ వచ్చుఅన్నారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు, ఎస్పీ శ్రీనివాస్, లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి: జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 30, ప్రజాపాలన :సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాలని ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి నియంత్రణ దిశగా సంబధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సహాయ పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ స్థాయి నుండి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, నివాస ప్రాంతాలు, రోడ్లపై నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మురుగు కాలువలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. గ్రామాలలో అంటువ్యాధులు వ్యాప్తి అధికంగా ఉన్న ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని కోరారు. ప్రతి గ్రామంలో 10 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు రైతువేదికలలో అందుబాటులో ఉంటూ రైతులకు పంట సాగులో అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు రైతులు రైతువేదికలను సద్వినియోగం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బి.సి. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 30, ప్రజాపాలన :తెలంగాణ బి.సి. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-3, 4తో పాటు డి.ఎస్.సి., గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగాల కొరకు సిద్ధమవుతున్న వారికి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోదక్కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 7వ తేదీ నుండి రాష్ట్రంలోని అన్ని బి.సి. స్టడీ సర్కిల్ లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, అర్హత గల అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రూప్-3, 4 కోచింగ్ కొరకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీలో 60 శాతం మార్కులు, డి.ఎస్.సి., గురుకుల ఉపాధ్యాయుల శిక్షణకు డిగ్రీతో పాటు బి.ఈ.డి.లో 60 శాతం మార్కులు పొంది ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వ్రాతపూర్వకమైన దరఖాస్తులను డైరెక్టర్, బి.సి. స్టడీ సర్కిల్-హైదరాబాద్ / జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సెప్టెంబర్ 3వ తేదీ లోగా అందజేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బి.సి. స్టడీ సర్కిల్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తుర్కయంజాల్ మున్సిపల్ లో చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ : మండల కేంద్రంలోని శివ గార్డెన్స్ లో అబ్దుల్లాపూర్ మండలం పెద్దఅంబర్ పేట్, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు చెందిన 163మంది లబ్ధిదారులకు 1,63,18,908 రూపాయల కళ్యాణలక్ష్మీ – షాదిముబారక్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. మరియు తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మునగనూర్ గ్రామానికి చెందిన 15 వార్డ్ లోని నలుగురు కి మరియు 1 వార్డ్ లోని 1 ఒక్కరికి 5,00,580/- రూపాయల చెక్కును మన ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్ 15 వార్డ్ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి మరియు 1వార్డ్ కౌన్సిలర్ సంగీత మోహన్ గుప్తా, ఉమర్ ఖాన్ కరాడి శ్రీలత అనిల్ కుమార్. మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ పర్యటన



బోనకల్, ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి: పార్లమెంటరీ ప్రవాసి యోజన కార్యక్రమం ద్వారా రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర సహకార శాఖా సహాయ మంత్రివర్యులు బి ఎల్ వర్మ, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తో పాటు మంగళవారం నాడు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో పర్యటించారు.పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ దళిత నాయకుడు తాళ్లూరి సురేష్ అస్వస్థకు గురైన కారణంగా పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రితో భేటీ అయిన బిజెపి నాయకులు ఇందులో భాగంగా స్థానిక బిజెపి యువనేత బీపీ నాయక్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బిఎల్ వర్మకు అందజేస్తూ విషయాలను స్వయంగా వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే మంచి వార్తను అందజేస్తామని హామీ ఇచ్చారు.వినతి పత్రంలో కొన్ని ముఖ్య కీలక అంశాలను ఈ విధంగా క్రోడీకరించారు.ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులు అయ్యే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న, అర్హులైన విద్యార్థులకు యువకులకు ఉద్యోగ కల్పనలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని,అందుకొనుగుణంగా యువకులను ప్రోత్సహించే విధంగా హార్డ్వేర్, సాఫ్ట్వేర్ ఇతర రంగాలతో కూడిన పరిశ్రమలను, నాణ్యమైన స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషను ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో నెలకొల్పాలని,ఖమ్మం జిల్లా, చైతన్యవంతమైన జిల్లా ఇక్కడ అత్యంత ప్రతిభా కలిగిన మానవ వనరులు సమృద్ధిగా కల్పించే జిల్లా అని,విద్యార్థులకు ఉన్నత చదువులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ల కొరకు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నుండి సహాయ సహకారాలు అందించగలరని, మహిళా సాధికారిక కోసం మహిళలకు అవసరమైన కొన్ని చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ,బోనకల్ రైల్వే స్టేషన్ రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా మారడం కారణంగా దాదాపు 2000 మంది ప్రతిరోజూ అవస్థలు పడుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన వెంటనే సిసి రోడ్లను నిర్మించాలని కోరామని,అలాగే ఎస్సీ ఎస్టీ తండాలలో గూడాలలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్లు కమ్యూనిటీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,దేవికి వాసుదేవరావు, నంబూరి రామలింగేశ్వరరావు,నున్న రవికుమార్, శ్యామ్ రాథోడ్ , దొంతు జ్వాల నరసింహ,బోళ్ళ బిక్షపతి, ఏనుగు సుమన్ బాబు, ఇతర నాయకులు మరీదు పరశురాముడు, బంధం నాగేశ్వరరావు, వసంతం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృత దేహంతో రహదారిపై రాస్తారోకో



జన్నారం, ఆగస్ట 30, ప్రజాపాలన: మండలంలో విద్యార్థి మృతి దేహంతో రహదారి పై రస్తారోకో చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా హైదరాబాదు లోని ప్రవేట్ కలశాల యాజమాన్యం బకాయ పీజులు చేయించాలని ఒత్తిడి చేసినందున ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన విద్యార్థి జక్కుల అంజిత్ మృతి దేహంతో మంగళవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై కలమడుగు గ్రామస్థులు, బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్, విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో రహదారి పై రస్తారోకో చేశారు. విద్యార్థి మృతి కారణమైన ప్రవేట్ కలశాల గుర్తింపు ను రద్దు చేసి, కలశాల ప్రిన్సిపాల్ కఠిన చర్యలు తీసుకోవాలని రహదారిపై రస్తారోకో లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రహదారి పై గంటపాటు రస్తారోకో నిర్వాహించడంతో మెయిన్ రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిసిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఎర్పాడింది. స్థానిక అదనపు ఎస్ఐ తానజీ సంఘటన స్థలానికి చేరుకుని కలశాల యాజమాన్యం పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రస్తారోకోను విరమించారు.ఈ కార్యాక్రమంలో కలమడుగు, దర్మారం, సర్పంచులు కార్తీక్ రావు, గంగదర్, బిజెపి మండల అధ్యక్షుడు గోలి చందు, కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ సయ్యాద్ పసిఉల్లా, జిల్లా సెక్రటరీ ముత్యం రాజన్న, మార్కెట్ వైస్ చైర్మన్ గోట్లా రాజేష్ యాదవ్, డైరెక్టర్లు వోల్లోల నర్సగౌడ్, జంగం సతీష్, బిజేవైఎం మండల అధ్యక్షుడు ముదుగు ప్రవీణ్, మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్, విద్యార్థులు యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటో తేదీన డిమాండ్స్ డే ను విజయవంతం చేయండి



బోనకల్, ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి: అఖిలభారత కిసాన్ సభ ఆధ్వర్యంలో గత నాలుగు దశాబ్దాలుగా సెప్టెంబర్ ఒకటో తేదీన డిమాండ్స్ డే నిర్వహిస్తున్నామని ,ఈ డిమాండ్ నేను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి లో ఆ సంఘం మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, నకిలీ విత్తనాల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని. పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలని. విద్యుత్ సవరణ చట్టం 22 ను ఉపసంహరించాలని. 57 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకి. కౌలు రైతులకు 10000 పెన్షన్ ఇవ్వాలని, రైతు ఉద్యమంలో మరణించిన 750 మంది అమరుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని. రైతు అమరులకు స్మారక చిహ్నం నిర్మించాలని,రైతు ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన 80 వేల కేసులను ఉపసంహరించుకోవాలని,ఉత్తరప్రదేశ్ లక్కింపూర్ రైతుల అంతకులను. కుట్ర దారులను కఠినంగా శిక్షించాలని,రైతుల రుణాలను ఏకకాలంలో రద్దు చేయాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని,నకిలీ పాలు సరఫరాను అరికట్టి లీటర్ పాలకు వంద రూపాయల ధర నిర్వహించి అమలు చేయాలని,కౌలు, పోడు రైతులకు వాస్తవ సాగుదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పారుపల్లి రాఘవులు, ఏలూరి రమేష్, కొంగర కృష్ణయ్య, పారుపల్లి రవి,గుడిద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అలా వచ్చాడు.. ఇలా వెళ్ళాడు...: ఎఐఎఫ్ బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి



కరీంనగర్ ఆగస్టు 30 జాపాలన ప్రతినిధి :కెసిఆర్ కు మునుగోడు బైపోల్ భయం పట్టుకుందనీ అందుకే ఫాంహౌస్ వీడి జిల్లాల పర్యటనలు చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు అన్నారు సోమవారం పెద్దపల్లి నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం కెసిఆర్ ప్రజానీకానికి ఎటువంటి హామీలు ఇవ్వకుండ వెనుతిరిగడం నిరాశపర్చిందని అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో సీఎం బహిరంగ సభలో ఊకదంపుడు ఉపన్యాసం తప్ప జిల్లా ప్రజానీకానికి ఎటువంటి హామీ ఇవ్వలేదు అన్నారు,సీఎం కెసిఆర్ పెద్దపల్లి పర్యటనకు 12 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియాగం చేశారన్నారు.. పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన డిఎంఎఫ్టి,నిధులను 1000 కోట్ల సొమ్మును ఇతర జిల్లాలకు ఎత్తుకెళ్తునా ఇక్కడి మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్లే దాసరి మనోహర్ రెడ్డి అభ్యంతరం తెలపకపోవడం వీరి అసమర్థతకు నిదర్శనమని అన్నారు,సీఎం కెసిఆర్,ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురుంచి మాట్లాడటం విడ్డూరంగ ఉందన్నారు. ఎస్సారెస్పీ ఒక్క కాలువ నిర్మాణం పొడగింపు కానీ,ఒక్క షెట్టర్ మరమత్తు చేసింది లేదనీ ఒక డ్రాప్ కట్టింది లేదు అని తెలిపారు.నీళ్లు ఎత్తుకెళ్ళి ఇక్కడ పంటలను ఎండపెట్టారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చాయని .ప్రస్తుతం తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ఉద్యోగాల నోటిఫికేషన్ల రావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం . మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ రాష్ట్ర నేడు సీఎం కెసిఆర్ ప్రభుత్వం ద్వారా 4 లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో కి వెళ్ళింది.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రతి పనికి కాంట్రాక్టు పనులన్నీ. మెగా క్రిష్టా రెడ్డి కి సీఎం కేసీఆర్ ఇస్తున్నారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై ఆరోపణలు వినిపిస్తున్న వాటిని గాలికి వద్దిలేస్తున్నారని విమర్శించారు.పెద్దపల్లి జిల్లాలో ఇసుక దందా, రేషన్ బియ్యం మాఫియా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో కమిషన్ ల వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అదుపు లేకుండా పోయిందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు.

## బీసీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం కృషి చేయాలి



కరీంనగర్ ఆగస్టు 30 ప్రజాపాలన :బలహీణవర్గల ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వం కృషి చేయాలని బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ భవన్ జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికనై ఆది మల్లేశం ను బీసీ సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ నాపై అపార నమ్మకం ఉంచి తనను కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా నియమించిన బీసీ జాతీయ నేత,రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాణలకు ఆయన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ విధ్యాభివృద్ధికి ప్రభుత్వం రాష్ట్రంలో 33 గురుకుల పాఠశాలలతో మరో 15 డిగ్రీ కళాశాలలను మంజూరు చేయడం ఎంతో అభినంగ నీయమని మల్లేశం కొనియాడారు.దేశంలో అత్యధిక శాతం ఉన్న బీసీ సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించు కోవాలని కోరారు.ముఖ్యంగా బీసీ యవత ఉన్నత విద్య నభ్యసించి ఏలాంటి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలన్నారు. జిల్లాలో బీసీ సంఘం అభివృద్ధికి తన వంతు అంగిస్తానని మల్లేశం హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు పెద్ది శ్రీధర్,రాజ్ కుమార్,రణభీర్ సింగ్,తిరుపతి స్వామి,సోనూ సూద్,గాజ చంద్రశేఖర్, అఖిల్ కుమర్,శర్మపంజిక్, కొండమీది తిరుపతి స్వామి తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 30, ప్రజాపాలన :వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో మట్టి వినాయక ప్రతిమలను పూజించి అందరం కలిసి కట్టుగా పర్యావరణాన్ని కాపాడుకుందామని, భావి తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. మంగళవారం వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మడుపు రాంప్రకాష్, పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్లు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి మట్టి గణపతి ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులైన గణపతి మండపాలను ప్రోత్సహించాలని, ప్రసాద వితరణలో పర్యావరణానికి నష్టం కలిగించే సింగిల్ యూస్ ప్లాస్టిక్ను వినియోగాన్ని నివారించాలని, వాటి స్థానంలో ఆకు దొప్పలు, కాగితం ఇతరత్రా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సమిష్టిగా జరుపుకోవాలని తెలిపారు.

## మట్టి వినాయకుల పంపిణీ



మంచిర్యాల టౌన్, ఆగష్టు 30, ప్రజాపాలన: వినాయక చవితి పురస్కరించుకొని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ ఎకో క్లబ్ సంయుక్త సారథ్యంలో మంగళవారం రోజున మట్టి వినాయకుల పంపిణీ, అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే వినాయకుల వల్ల వాటికి వేసి పెయింట్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను వివరించరు, ఈ భూమిని కాపాడటం మన లక్ష్యం ఇలాంటి కొన్ని కొన్ని మన చేతిలో ఉన్న ఇటువంటి చిన్న కార్యక్రమాలు చేయడం వల్ల భవిష్యత్తు తరాల కీ ఒక్క అవగాహన కలుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తలు సమావేశమైన కేంద్ర మంత్రి దేవి సింగ్ చౌహాన్



ఇబ్రహీపట్నం ఆగస్టు తేదీ30 ప్రజాపాలన ప్రతినిధి : ఆదిభట్ల మున్సిపాలిటీ లో ఇబ్రవీంవట్నం నియోజకవర్గ పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి దేవ్ సింగ్హా చౌహాన్. మాట్లాడుతూ. భారతదేశంలో బిజెపి అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకెళుతున్న సందర్భంలో తెలంగాణ కెసిఆర్ ముఖ్యమంత్రినీ ప్రశ్నించిన కేంద్రమంత్రి చౌహన్. అనేక మైనటువంటి తెలంగాణలో అభివృద్ధికి నిలువును ఇస్తూ నీడలా మేము ఉంటూ పనిచేస్తున్న పార్టీ బిజెపి పార్టీ తెలంగాణలో రాబోయేది మా పార్టీ అని ధీమా వ్యక్తం చేస్తున్న చౌహన్ స్వాగతించి సన్మానించి ఆదిపట్ల



మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి. జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి. వనపర్తి జిల్లా అధ్యక్షులు బోసు ప్రతాప్. సీనియర్ నాయకులు పోరెడ్డి అర్జున్ రెడ్డి. లచ్చిరెడ్డి పోరెడ్డి నరసింహారెడ్డి. అజయ్ యాదవ్, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి, శివకుమార్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యదర్శి దండు ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు




ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 31, ఆగష్టు 2022

## కాంగ్రెస్ ఎందుకు ఖాళీ అవుతోంది?

కాంగ్రెస్‌లో నిష్క్రమణలు ముమ్మరమయ్యాయి. తెలంగాణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. సీనియర్ నాయకుడు గులాంనబీ ఆజాద్ పార్టీ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికే రాజీనామా చేశారు. మూడు దశాబ్దాలుగా తాను కాంగ్రెస్‌లో పనిచేస్తున్నానని, విధేయులైన వారినే అవమానిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి రాసిన లేఖలో రాజగోపాల్ రెడ్డి వివరించారు. పార్టీ ద్రోహులకు బాధ్యతలు అప్పజెప్పడం తనకు బాధ కలిగిస్తోందని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలను గెలిపించలేని వ్యక్తులు, గెలిపించిన వ్యక్తుల్లో మనో ధైర్యం నింపలేని వ్యక్తులు, పోరాట కార్యాచరణను రూపొందించలేని వ్యక్తులు, జైలుకు వెళ్లి వచ్చిన వారి ఆధ్వర్యంలో తాను పనిచేయలేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ప్రజాస్వామిక నాయకత్వం లేనందువల్ల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికే రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. గులాంనబీ ఆజాద్ సైతం సోనియాకు రాసిన లేఖలో ఇంతకు మించి పరుష పదజాలాన్ని ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు కేవలం ఉత్సవ విగ్రహంగా మారారని, అన్ని కీలక నిర్ణయాలు రాహుల్ గాంధీ, ఆయన సెక్యూరిటీ గార్డులు, పిఏలు తీసుకుంటున్నారని ఆజాద్ ఆరోపించారు. రాహుల్ గాంధీ అపరిపక్వతే ఇవాళ పార్టీ దుస్థితికి కారణమని ఆయన అన్నారు. ఆజాద్ మాటలను ఆరా తీస్తే రాహుల్‌కి సెక్యూరిటీ గార్డుగా ఉన్న ఒక వ్యక్తి అనేక కీలక రాజకీయ నిర్ణయాలు తీసుకున్నారని అర్థమవుతోంది. గోవా ఎన్నికల్లో ఆయనే అభ్యర్థులను నిర్ణయించారని, పంజాబ్‌లో ఒకప్పటి ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్‌కు ఈ సెక్యూరిటీ గార్డు ద్వారానే ఆదేశాలు వెళ్లేవని తెలుస్తోంది. త్వరలో రాహుల్ గాంధీ ప్రారంభించనున్న భారత్ జోడో యాత్ర కూడా ఆయనే నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంకులో పనిచేసిన మరో అధికారి కూడా ఈయనతో పాటు చక్రం తిప్పుతున్నారని, కాంగ్రెస్ పార్టీని సెక్యూరిటీ గార్డులు, పిఏలతో పాటు యుపిఏ హయాంలో ఒక జూనియర్ మంత్రిగా ఉన్న కేసి వేణుగోపాల్ నిర్వహిస్తున్నారని పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ముక్కలు ముక్కలుగా ఉన్న దేశాన్ని ఏకం చేసేందుకు 'భారత్ జోడో' యాత్రను సంకల్పించానని రాహుల్ గాంధీ సంకేతాలు పంపుతున్నారు. నిజానికి దేశం ఎప్పుడూ ముక్కలు ముక్కలుగా లేదు. భారత్ అఖండంగానే ఉన్నది. కాంగ్రెస్ పార్టీ పాలన ఏడు దశాబ్దాల కాలంలోనే భారతదేశం కుల, మత, జాతి, ప్రాంతీయ తేడాలతో ముక్కలు ముక్కలైంది. అనేక విచ్ఛిన్నకర ఉద్యమాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి. తామే ముక్కలు చేసిన భారత్‌ను రాహుల్ గాంధీ ఏకం చేయగలరా? అసలు భారత్ ఏకత, అఖండత అంటే ఏమిటో రాహుల్ గాంధీకి కనీస అవగాహన ఉన్నదా? కాంగ్రెస్ సంగతి అటుంచి తన పార్టీ ముక్కలు ముక్కలు కాకుండా రాహుల్ గాంధీ కాపాడుకోగలిగితే ఆయన జోడో యాత్ర విజయవంతం అయినట్లే సుమా! కాంగ్రెస్ పార్టీ ఎన్నో సార్లు ముక్కలు ముక్కలైన సందర్భాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు రాహుల్ గాంధీ పుణ్యమా అని లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ 53 మంది సభ్యుల పార్టీగా మిగిలిపోయింది. భవిష్యత్తులో ఈ సీట్లు కూడా ఉంటాయో లేదో చెప్పలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే యువకుడైన రాజగోపాల్ రెడ్డి ఉదహరించిన కారణాలనే 52 ఏళ్లుగా కాంగ్రెస్‌కు సేవ చేసిన గులాంనబీ ఆజాద్ కూడా ఉదహరించడం. అంటే కాంగ్రెస్ పార్టీలో ఏ తరం వారూ ఇమడలేకపోతున్నారని అర్థమవుతోంది. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సంక్షోభం చాలా కాలం నుంచే ఉన్నదని జ్యోతిరాదిత్య సింధియా ఆజాద్ రాజీనామాపై ప్రతిస్పందిస్తూ అన్నారు. ఆజాద్ ఇన్నాళ్లకు ఆజాదీని (స్వేచ్ఛను) పొందారు అని ఆయన వ్యాఖ్యానించారు. ఆజాద్ రాజీనామా చేసిన వెంటనే జమ్మూ కశ్మీర్‌కు చెందిన అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆయనకు మద్దతుగా రాజీనామాలు చేశారు. గత మేలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేతలను ఎన్నో కేసుల నుంచి కాపాడిన ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరితే అంతకు ముందు మధ్యప్రదేశ్‌కు చెందిన యువ నేత జ్యోతిరాదిత్య సింధియా, పంజాబ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సునీల్ జాఖడ్, కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రులు ఆర్‌పిఎన్ సింగ్, అశ్వినీ కుమార్, గుజరాత్‌లో పార్టీ నాయకుడు హార్దిక్ పటేల్ పార్టీకి తిలోదకాలు ఇచ్చారు. కాంగ్రెస్ పరిస్థితి ఎంత అధ్వాన్నంగా మారిందంటే చివరకు ఆ పార్టీ విధానాలను సమర్థించాల్సిన అధికార ప్రతినిధులు కూడా ఆ పార్టీని వదిలిపెట్టి వెళుతున్నారు. గతంలో కేరళకు చెందిన కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి టాం వడక్కన్ బిజెపిలో చేరితే, ఇటీవల మరో ఇద్దరు అధికార ప్రతినిధులు జైవీర్ షెర్గిల్, దాసోజు శ్రవణ్ పార్టీ భౌతిక వాస్తవికతలతో నిమిత్తం లేకుండా పనిచేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు దేశ యువత, ఆధునిక భారత ఆకాంక్షలతో నిమిత్తం లేకుండా ఉన్నాయని వారు విమర్శించారు. కాంగ్రెస్ ఎందుకు ఖాళీ అవుతోంది? ఈ విషయంపై కాంగ్రెస్ నేతలే జవాబు చెప్పలేకపోతున్నారు. అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడి, తిరస్కరణకు గురై, అనేకమంది వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను విడిచిపెట్టిపోతున్నారు. సోనియా, రాహుల్, ప్రియాంక మాత్రమే కాదు, వేణుగోపాల్ లాంటి వారు కూడా పార్టీ కార్యకర్తలను, నేతలను కలుసుకోవడం లేదని, అసలు తామెందుకు పార్టీలో ఉన్నామో తెలియదని వారు వాపోతున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం ఎవరు వహిస్తున్నారో ఎవరూ చెప్పలేకపోతున్నారు. అలాంటి కాంగ్రెస్ నేతలు భారతీయ జనతా పార్టీలో ప్రజాస్వామ్యం లేదని, మోదీ నియంత అని విమర్శలు గుప్పించడం హాస్యాస్పదం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా, పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నేతలు నిత్యం ప్రజలు, కార్యకర్తల మధ్య ఉంటారు. దేశంలో పలు చోట్ల పర్యటిస్తారు. దేశంలో ప్రజల మౌలిక సమస్యల గురించి తెలుసుకునే నిరంతర ప్రక్రియను బిజెపి నేతలు అవలంబిస్తారు. అందుకే బిజెపితో ప్రజలు అనుసంధానం కాగలుగుతున్నారు. ఇవాళ బిజెపి నిత్యచైతన్యంగా, సజీవంగా, జనం మధ్య కొనసాగుతున్నందువల్లే దినదిన ప్రవర్థమానం కాగలుగుతున్నది. ఇంకా యువరాజులమని, యువరాణులమని, రాచకుటుంబీకులమని, దొరలమని, వారసత్వ పాలన తమ హక్కు అని, గడీల నుంచి పాలన చేసే విర్రవీగే నేతలు ప్రజలకు దూరం అవుతుంటే ప్రజల మనోభావాలు, వారి సమస్యలు, సాంస్కృతిక భావోద్వేగాలు తెలుసుకునేందుకు బిజెపి నేతలు నిత్యం జనం మధ్య గడుపుతున్నారు. ప్రతిపక్షాలు నిర్వీర్యం కావడానికి, బిజెపి జన బలం పెరగడానికి ఇవే కారణం.

# 'మద్దతు'కు ఇదీ మంచిమార్గం!




ఉత్పత్తి వ్యయం ఉరితాడు అయితే ఎలా? ఐదు దశాబ్దాల క్రితం హరిత విప్లవంతో పంటల దిగుబడులు పెరిగాయి. ముఖ్యంగా ఆహార ధాన్యాలు అయిన వరి, గోధుమ ఉత్పత్తులు సమృద్ధమయ్యాయి. దిగుబడులను పెంచేందుకు రైతులు రసాయనిక ఎరువులను విరివిగా వాడడం ప్రారంభించారు. చీడ పీడ నివారణకు క్రిమి సంహారక మందుల వినియోగం అనివార్యమయింది. దీంతో ఉత్పత్తి వ్యయం బాగా పెరిగిపోయింది. రైతుల సహాయార్థం 1967లో 'కనీస మద్దతు ధర' (ఎంఎస్‌పి) విధానాన్ని ప్రవేశపెట్టారు. రెండు సమాంతర లక్ష్యాలు ఉన్న విధానమది. అవి: రైతులకు ఆదాయ భద్రతబీ వినియోగదారులకు ముఖ్యంగా పేదలకు ఆహారభద్రత సమకూర్చడం. ఈ లక్ష్యాల పరిపూర్తికి కనీస మద్దతు ధర వ్యవస్థ ఇతోధికంగా తోడ్పడింది. 1990వ దశకం మధ్యనాళ్ల దాకా ఈ పరిస్థితి కొనసాగింది. అయితే అదే కాలంలో ఆరంభమైన ఆర్థిక సంస్కరణలతో ఆ లక్ష్యాల ప్రభావశీలత క్రమంగా తగ్గిపోయింది. కనీస మద్దతు ధర అంశం ప్రస్తుత రైతాంగ ఆందోళనలకు ఎందుకు కేంద్ర బిందువుగా ఉన్నదో విశదీకరించి, రైతులకు ఆదాయ భద్రతను కల్పించే కనీస మద్దతు ధరను నిర్ణయించేందుకు దోహదం చేసే కొత్త ఆర్థిక సూత్రాన్ని సూచించడమే ఈ వ్యాస లక్ష్యం. కనీస మద్దతు ధర విషయమై రైతు ఉద్యమాలు 2014 తరువాత ఎందుకు ముమ్మరమయ్యాయి? అన్నదాతల ఆందోళనలకు కారణాలు సహేతుకమైనవేనా? రాజకీయ ప్రమేయాలను పక్కన పెడితే ఐదు న్యాయబద్ధమైన కారణాలు ఉన్నాయని చెప్పవచ్చు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం తమ శ్రేయస్సుకు విస్తృత చర్యలు చేపట్టగలదని రైతులు ప్రగాఢంగా విశ్వసించారు. ఆ ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలు వారిలో ఆ ఆశలను పురిగొల్పాయి. కనీస మద్దతు ధరకు సంబంధించి డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలుపరుస్తామని మోదీ వాగ్దానం చేశారు. ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయించాలనేదే ఆ సిఫారసు. అప్పటికి దశాబ్దకాలంగా అలాంటి డిమాండ్ చేస్తున్న రైతులు మోదీ హామీతో ఆనందభరితులయ్యారు. 2014 పూర్వపుస్థాయి కంటే చాలా అత్యధిక స్థాయిలో కనీస మద్దతు ధరను మోదీ ప్రభుత్వం నిర్ణయించగలదని రైతులు విశ్వసించారు. అయితే వారికి ఆశాభంగం కలిగింది. కనీస మద్దతు ధరల్లో పెరుగుదల రేటు 2014 అనంతరం వాస్తవంగా అంతకు పూర్వం పెరుగుదల రేటు కంటే తక్కువగా ఉన్నది! ఉదాహరణకు వరి పంటకు సంబంధించిన కనీస మద్దతు ధరను తీసుకోండి. 2007-08 నుంచి 2013-14 సంవత్సరాల మధ్య 100 శాతం కంటే అధికంగా పెరిగింది. అయితే 2013-14 నుంచి 2021-22 సంవత్సరాల మధ్య దాని పెరుగుదల కేవలం 48 శాతం మాత్రమే. మిగతా పంటల విషయంలో కూడా ఇటువంటి తేడాయే 2014కు ముందు, ఆ తరువాత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ వ్యత్యాసాన్ని రైతు సంఘాల నాయకులు స్పష్టంగా గుర్తించారు. ఉత్పత్తి వ్యయానికంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయిస్తున్నప్పుడు దాని అదనపు పెరుగుదల 2014 అనంతరం, అంతకు ముందు పెరుగుదలలో కేవలం సగంగా మాత్రమే ఎందుకు ఉంటుందని వారు తీవ్రంగా ప్రశ్నించ సాగారు. వాస్తవానికి ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయించడంలో 2014 పూర్వపు పద్ధతులనే అనుసరించినట్టయితే దాని పెరుగుదల చాలా అధికంగా ఉండి తీరాలి. కానీ అలా జరగలేదు. ఎందుకని? పొరపాటు ఎక్కడ జరిగింది? రెండో కారణం 2014 అనంతరం ఉత్పత్తి వ్యయాన్ని గణించడంలో అనుసరించిన పద్ధతిని సవరించడం. ఇదొక వివాదానికి కారణమయింది. కనీస మద్దతు ధరను వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ నిర్ణయిస్తుంది. ఉత్పత్తి వ్యయం ఒక కీలక నిర్ణాయక అంశం. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరను ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం అధికంగా నిర్ణయించాలి. ఉత్పాదకాల ఖర్చులు, రుణాన్ని వాయిదా పద్ధతులలో చెల్లించడం, నిర్వహణ మూలధనంపై వడ్డీ, కుటుంబ శ్రమ విలువ, భూమి కౌలు విలువ, స్థిర మూలధనంపై వడ్డీ, సాగు భూముల నిర్వహణ వ్యయాలు మొదలైన వాటి మొత్తం కంటే కంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధర ఉండాలి. 2014 అనంతరం ప్రధాన పంటలు అన్నిటికీ కనీస మద్దతు ధరను ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం అధికంగా నిర్ణయిస్తున్నట్టు మోదీ ప్రభుత్వం చెబుతూ వస్తోంది. అయితే ఉత్పత్తి వ్యయాన్ని గణించడంలో రెండు ప్రధాన అంశాలను మినహాయించారు. అవి: స్థిర మూలధనంపై వడ్డీ, సాగు భూముల నిర్వహణకు రైతులు భరిస్తున్న వ్యయాలు. భూమి వాస్తవిక కౌలు విలువపై ఒక నిర్దిష్ట గరిష్ఠ పరిమితి విధించారు. ఈ దృష్ట్యా సవరించిన గణన పద్ధతి ప్రకారం ఉత్పత్తి వ్యయాలను తక్కువగా అంచనా వేశారు. ఉత్పత్తి వ్యయానికి సంబంధించిన ఈ తక్కువ అంచనాల ప్రాతిపదికనే కనీస మద్దతు ధరను నిర్ణయిస్తున్నారు! 2014 అనంతరం ఉత్పత్తి వ్యయం ఇతోధికంగా పెరగడం మూడో కారణం. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగాయి. అంతేకాకుండా వ్యవసాయ కూలీ రేట్లు 2008-21 సంవత్సరాల మధ్య రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. ఇటీవలి సంవత్సరాలలో ప్రధాన పంటల దిగుబడులు ఎదుగూ బొదుగూ లేకుండా నిలిచిపోవడం నాలుగో కారణం. ఉదాహరణకు 2014 అనంతరం వరి పంట దిగుబడులు ఏటా సగటున ఒక శాతం మేరకు పెరుగుతుండగా పత్తి ఉత్పత్తిలో ఎటువంటి మార్పు లేదు. గోధుమ దిగుబడులు ఏటా సగటున 2.5 శాతం మేరకు పెరుగుతున్నాయి. పంట దిగుబడులు స్వల్పంగా ఉన్నప్పటికీ వాటి ఉత్పత్తి వ్యయాలు మాత్రం తక్కువగా ఉండవు. ఈ వాస్తవం దృష్ట్యా కనీస మద్దతు ధర కనీసం ద్రవ్యోల్బణం రేటుకు మించి ఉండాలి. అలాగే నిర్దిష్ట సంవత్సరంలో అదనపు ఉత్పత్తి వ్యయాలను కూడా పరిగణనలోకి తీసుకుని తీరాలి. ఈ ప్రకారం నిర్ణయించిన కనీస మద్దతు ధరే రైతులకు లబ్ధి చేకూర్చగలదనేది స్పష్టం. మరి ద్రవ్యోల్బణం రేటుతో పోల్చితే కనీస మద్దతు ధర పెరుగుదల రేటు తక్కువగా ఉండడమే రైతుల ఆందోళనలకు ఐదో కారణం. కనీస మద్దతు ధర పెరుగుదల ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే అది మద్దతు ధరలో నిజమైన పెరుగుదల అవుతుంది. ఈ దృక్కోణం నుంచి చూసినప్పుడు 2014-21 సంవత్సరాల మధ్య కనీస మద్దతు ధర సగటు వార్షిక పెరుగుదల రేటు, సగటు వార్షిక ద్రవ్యోల్బణం రేటుకు ఇంచుమించు సమానంగా ఉంటోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 2014 అనంతరం కనీస మద్దతు ధర ఆధారంగా రైతుల ఆదాయంలో నిజమైన పెరుగుదల పూర్తిగా పూజ్యం. కనీస మద్దతు ధరలో పెరుగుదల ద్రవ్యోల్బణం ప్రభావంతో నిరర్థకమైపోతోంది. కనీస మద్దతు ధరను నిర్ణయించడంలోనూ ఉత్పత్తి వ్యయాన్ని గణించే విధానంలో మార్పుల విషయంలోనూ ఇటీవలి ధోరణులపై రైతుల ఆందోళన తీవ్రమవుతున్న దృష్ట్యా ఒక కొత్త ఆర్థిక సూత్రం ప్రాతిపదికన ఎంఎస్‌పిని పారదర్శకంగా నిర్ణయించాల్సిన అగత్యమున్నది. వ్యవసాయేతర రంగాలలో లభించే ఆదాయ స్థాయితో వ్యవసాయ రంగంలో లభించే ఆదాయ స్థాయిని దాదాపు సమతూకంగా ఉండేటట్లు చేయడానికి సత్వరమే ఒక కొత్త కనీస మద్దతు ధర విధానాన్ని ప్రవేశపెట్టాలి. కనీస మద్దతు ధర వ్యవస్థలో రైతుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి- ఉత్పత్తి వ్యయాల ప్రాతిపదికన కాకుండా ద్రవ్యోల్బణం ఆధారంగా కనీస మద్దతు ధరను నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టాలి. ఉత్పత్తి వ్యయాల ప్రాతిపదికన కనీస మద్దతు ధర నిర్ణయ ప్రక్రియ రాను రానూ సంక్లిష్టమైపోతూ అసంబద్ధమవుతోంది. ద్రవ్యోల్బణం రేటు ఆధారంగా కనీస మద్దతు ధరను నిర్ణయించినప్పుడే రైతులకు ఆదాయ భద్రత సమకూరుతుంది. ఆర్థిక వ్యవస్థలోని ఇతర శ్రామికులతో సమానంగా రైతులకూ ఆర్థిక భద్రత సమకూరుతుంది. కొత్త కనీస మద్దతుధర విధానాన్ని రూపొందించి, అమలుపరిచే బాధ్యతను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు అప్పగించాలి. ఇక రెండోది- రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్న విధంగా ద్రవ్యోల్బణ ఆధారిత కొత్త కనీస మద్దతు ధరకు, దాని నిర్ణాయక ప్రక్రియకు చట్టబద్ధత కల్పించాలి. ఇందుకు కనీస మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలి. ఇదే జరిగితే 1967లో కనీస మద్దతు ధరను ప్రవేశపెట్టిన తరువాత ఆ విధానంలో ఆ చట్టం ఒక బృహత్తర విప్లవాత్మక మార్పుకు దోహదకారి అవుతుంది.

# ఏది నేరం? ఏది క్షమాపణ?

ఈరోజుల్లో, మనమొక వింత పరిస్థితుల్లో సమాజం కదలడం చూస్తున్నాం. దేన్ని నేరమంటామో నిర్వచించుకోలేని విచిత్ర స్థితిలోకి వెళుతున్నామా అని అనిపిస్తోంది. నేరం అనే పదానికి దేశం పునర్నిర్వచనం వెతుకుతున్నట్టు ఉంది. బిల్కిస్ బానో ఉదంతం దేశాన్నే కాదు, మానవత్వం ఉన్న ప్రతి మనిషిని కదిలించేది. ఇరవై సంవత్సరాల క్రితం గోధ్రా అనంతర దాడులు జరిగినప్పటికీ, పాలమ్ముకుని బతికే ముస్లిం కుటుంబానికి చెందిన బిల్కిస్ బానో 21 ఏళ్ళు నిండిన, ఐదు నెలల గర్భవతి. పసిగుడ్డు లాంటి ఒక కూతురు ఆమె చేతిలో ఉంది. ఆమెపై ఇరవై-ముప్పై మంది పాశవికంగా దాడి చేసి, ఆమె చేతిలోని చిన్న బిడ్డ తలను రాతితో మోది చంపేశారు. ఆమెపై మూకుమ్మడి అత్యాచారం చేశారు. అప్పటికే ఆమె కుటుంబంలో ఎనిమిది మందిని కిరాతకంగా చంపేసి ఉన్నారు. స్పృహ తప్పిపోయి బిల్కిస్ బానో నగ్నంగా పడి ఉంటే ఎవరో ఒక మహిళ ఆమెకు నీళ్ళిచ్చి, కప్పుకోడానికి ఒక గుడ్డ ఇచ్చింది. అటుగా వెళుతున్న ఓ పోలీసును బిల్కిస్ బానో బతిమాలి సహాయం తీసుకుని పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి ఫిర్యాదు చేసింది. ఈ ఉదంతం అంతా చూస్తే ఒక మనిషిని జంతువు కన్నా హీనంగా హింసించడం, 'మాబ్ జస్టిస్' పేరుతో అమాయకులను నిర్దాక్షిణ్యంగా చంపడం కనిపిస్తుంది. '%ఘతీవర్ శీట్ ష్త్రవ తీఘతీవ%' కింద క్వాలిఫై చేయడానికి పూర్తి అర్హత కలిగిన నేరం ఇది. మానవ సమాజంలో నేరస్థుడిని చంపకుండా నేరాన్ని నిర్మూలించడం ఒక ఆదర్శం అయితే -దానివైపు మనం ఇంకా ఎంతో దూరం నడవాల్సి ఉంది. ఈ లోపు ఒకటే తరహా నేరాన్ని ఒక్కోరకంగా ట్రీట్ చేయడానికి వీల్లేదు. ఈ %ఘతీవర్ శీట్ ష్త్రవ తీఘతీవ% నేరంలో జంతువులుగా ప్రవర్తించిన నేరస్థులకు ఉరిశిక్ష పడకపోగా, జీవితఖైదు మాత్రమే పడింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ చొరవతో సీబీఐ కోర్టుకు వెళ్ళిన ఈ కేసులో, తలలు లేని మొండేలు చితికి ఉండడం వల్ల కోర్టు ఆమె కుటుంబసభ్యుల హత్య కేసు విషయంలో మాత్రం ముద్దాయిలను నిర్దోషులుగా ప్రకటించింది. ఇక, తీర్పును ఎత్తిపట్టిన సుప్రీంకోర్టు శిక్ష ఖరారు చేస్తూ, 50 లక్షలు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నష్టపరిహారంగా ఇవ్వమంటే, బిల్కిస్ బానో అది తిరస్కరించింది. అటువంటి తీవ్రమైన నేరంలో శిక్ష పడిన ముద్దాయిలను 75వ స్వాతంత్ర్య దినోత్సవ సంతోష సంబరాల సందర్భంగా 'రెమిషన్' పేరుతో 'క్షమాపణ' 'ఉపశమనం' 'రాయితీ' కల్పించి ప్రభుత్వం దోషులను జైలు నుంచి విడుదల చేసింది. నిజానికి జూన్ 10న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొన్ని కేటగిరీలకు ప్రత్యేక 'రెమిషన్' ఇవ్వమని ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ఇందులో రేప్, టెర్రరిజం, హ్యూమన్ ట్రాఫికింగ్, చైల్డ్ అబ్యూజ్ లాంటి నేరస్థులనే కాక, ఉరిశిక్ష, జీవిత ఖైదు పడిన వారిని కూడా మినహాయించారు. అయితే, 'జైళ్ళు' రాష్ట్ర జాబితా కనుక, ఆర్టికల్ 161 ప్రకారం ఆయా రాష్ట్ర గవర్నర్లకు 'రెమిషన్' ఇచ్చే అధికారాలు ఉన్నాయి. అప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసివున్నందున గుజరాత్ ప్రభుత్వం దానిని అడ్డు పెట్టుకుని ఈ రెమిషన్ ఇచ్చినట్టుగా అగుపిస్తుంది. అదే విధంగా, 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వాలు సెక్షన్ 433%--ూ%ను ఓవర్ రూల్ చేస్తూ 14 సంవత్సరాలు జైలుశిక్ష గడవక మునుపే రెమిషన్ ఇవ్వవచ్చని చెప్పింది. అది కూడా సాకుగా తోడ్పడినట్టుంది. ఇప్పుడు ఈ రెమిషన్ గురించి సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అది లీగల్‌గా ఎంతవరకు నిలబడుతుందో చూడాలి. కానీ, '%ఘతీవర్ శీట్ ష్త్రవ తీఘతీవ ఎతీఱఎవం%' అనదగ్గ నేరాలకు నిష్కృతి లేదు. బిల్కిస్ కేసును ఆ కోణంలో చూడకపోవడం మానవత్వం నిర్వచనానికి సవాలు. ఇంతటి తీవ్రమైన ఘటనలో రెమిషన్ ఇవ్వడం ద్వారా జరిగిన దారుణాన్ని సింప్లిఫై చేసి, ఓ సాధారణ దొంగతనమో, దాడి కిందనో క్లాసిఫై చేయడం కనిపిస్తుంది. క్రూరమైన దాడులను 'ఓవర్ సింప్లిఫై' చేసే ప్రయత్నం ఇది. ముఖ్యంగా, ముస్లిముల మీద జరిగే దాడులను సాధారణీకరించడమే. ఆర్టికల్ 161 ఉద్దేశ్యం గమనించాలి. ఒక సామూహిక క్షమాపణా సందర్భం, పెరుగుతున్న మానవ విలువలు, బాధితులకు తగిన న్యాయం జరిగిన నేపథ్యం వంటివి పరిగణనలోకి తీసుకుని రెమిషన్ ప్రసాదించాలనే కాని, జైళ్ళలో మగ్గుతున్న నేరస్థులలో వ్యక్తిగతంగానో పార్టీ పరంగానో నచ్చిన వారిని ఎంపిక చేసుకొని వదిలేయడం కాదు.

## హత్య కేసును చేధించిన మధిర రూరల్ పోలీస్



మధిర రూరల్ ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలంలోని మాటూరు బస్టాండ్ దగ్గరఈనెల 22 8 22న రాత్రి సుమారు 8:30 గంటల ప్రాంతంలో మాటూరు క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుగొలను గ్రామానికి చెందిన సంగేపు పృధ్వి రోడ్డు ప్రమాదం లో చనిపోయినట్లుగా దరఖాస్తు ఇవ్వగా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 107/22 గా ఎఫ్ఐఆర్ నమోదు అయినది . ఏసీపి వైరా సూచనల మేరకు సీఐ మధిర ఆధ్వర్యంలో ఎస్సై మధిర రూరల్ నరేష్ మరియు అతని సిబ్బంది కేసు విచారణ చేయగా ఇట్టి మరణం రోడ్డు ప్రమాదంలో జరగలేదని పెనుగొలను కు చెందిన మృతుని బావ కుంచం మధు , మధిర కు చెందిన పోకల ప్రవీణ్ , రావూరి అనిల్ అను ముగ్గురు వ్యక్తులు రాడ్ తో కొట్టి చంపినారని రుజువు అయినది . తేదీ 22 8 22 నాడు సాయంత్రం 0600 గంటల సమయం లో మధు ,ప్రవీణ్ ,అనిల్ లు మధిర టౌన్ నందు గల నందిగామ సెంటర్లో కలుసుకొని మదు తన భార్య భర్తల గొడవ విషయంలో బావమరిది పృథ్వి కలగచేసుకుని తన అక్కకు సపోర్ట్ చేయడం వల్ల తన సంసారం నాశనం అవుతుందని పృథ్వి అడ్డు ఎలాగైనా తొలగించుకోవాలని ప్రవీణ్ , అనిల్ లను సహాయం అడగగా వారు సరే అన్నారు .అదే రోజు రాత్రి సుమారు 8 గంటల సమయంలో మధు ,ప్రవీణ్ , అనిల్ లు మాటూరు క్రాస్ రోడ్డు వద్ద గల బస్సు షెల్టర్ వద్దకు చేరుకొని ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం ప్రవీణ్ ,అనిల్ లు రాడ్ తో సహా బస్సు షెల్టర్ వెనుక దాచుకొని పృధ్వి బస్సు షెల్టర్ వద్దకు రాగానే రాడుతో పృథ్వి తలపై కొట్టినారు. కింద పడిపోయిన పృథ్విని మధు ప్రవీణ్ అనిల్ లు రాడుతో తల పై కొట్టినారు . పృథ్వీ చనిపోయినాడు అని నిర్ధారించుకున్న తర్వాత ఇట్టి మరణాన్ని సెల్ఫ్ యాక్సిడెంట్ గా చిత్రీకరించాలని చనిపోయిన వ్యక్తి వేసుకు వచ్చిన బైక్ ని అతని మీదే వేసి అక్కడి నుండి వెళ్ళిపోయినారు .నిన్న రాత్రి సమయంలో ఇట్టి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది .ఇట్టి కేసు ను చేదించిన మధిర సి ఐ మురళి , మధిర రూరల్ ఎస్ ఐ నరేష్ మరియు పోలీస్ సిబ్బంది నీ ఖమ్మం సి పి అభినందించారు.

## కోరుట్ల మండల అంబేద్కర్ యువజన సంఘాల భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వినతి



కోరుట్ల, ఆగస్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండల అంబేద్కర్ యువజన సంఘాల భవన నిర్మాణం కోసం కోరుట్ల పట్టణంలో స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు సూచనలతో మంగళవారం రోజు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ అధికారికి అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు కల్లూరు గ్రామ సర్పంచ్ వనతాడుపుల అంజయ్య, జోగన్ పల్లి గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘల నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ




కొడిమ్యాల, ఆగస్టు 30 (ప్రజా పాలన ప్రతినిధి):పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమలను వినియోగించాలని విజ్ డమ్, విద్యా భారతి విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు ఇంటింటికి తిరిగి పర్యావరణం పై అవగాహన కల్పించుకుంటూ కొడిమ్యాల గ్రామ ప్రథమ పౌరురాలైన గ్రామ సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి గారికి మొదటి మట్టి గణపతి ప్రతిమను ఇవ్వడమైనది. అదేవిధంగా గ్రామంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగా మంజూరైన ఆసరా పించన్ల గుర్తింపు కార్డ్ లు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి మేయర్లు కార్పొరేటర్



మేడిపల్లి, ఆగస్టు30 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కొత్త ఆసరా పింఛన్లను మంజూరు చేశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎంకెబిఆర్ ఫంక్షన్ హాల్లో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కార్మికశాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తన డివిజన్ లోని లబ్దిదారులకు ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

## బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 30 ఆగస్టు ప్రజా పాలన : బ్యాంకర్లు రైతులకు పంట రుణాలతో పాటు మత్స్య కార్మికులకు, గొర్ల పెంపకం దారులకు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ నిఖిల బ్యాంక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ ఆర్థిక సవత్సరంలో ఏప్రిల్ నుండి సెప్టెంబర్, 2022 వరకు జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి మరియు డి ఎల్ ఆర్ సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక లక్ష 14 వేల మంది రైతులకు రూ. 1,457 కోట్ల రుణాలు అందించే లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 75,360 మంది రైతులకు 664 కోట్లు రుణాలు మంజూరు చేసి 45.60 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ కాల పరిమితి రుణలు లక్ష్యం ఒక వెయ్యి 6 కోట్లు కాగా, 126 కోట్ల రుణాలను అందజేసి 13 శాతం లక్ష్యం సాధించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు గాను ఒక వెయ్యి 16 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 142 కోట్లు మంజూరు చేసి 14 శాతం లక్ష్యం సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారులకు రెండవ విడతలో భాగంగా ఒక్కొక్కరికి 20 వేల చొప్పున జిల్లాలో 2460 మందికి రుణాలు అందించే లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1426 మంది వీధి వ్యాపారులకు 3 కోట్ల రుణాలు అందించి 55 శాతం లక్ష్యం సాధించడం జరిగినదని, ప్రతి వీధి వ్యాపారికి క్యూఆర్ కోడ్ అందజేసి డిజిటల్ లావాదేవీలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ 13,218 సంఘాలకు 442 కోట్ల ఋణ లక్ష్యం కాగా, 2856 సంఘాలకు రూ. 146 కోట్ల రుణాలు అందించి 33 శాతం లక్ష్యం సాధించడం జరిగిందని కలెక్టర్ తెలియజేసినారు. కొత్త పంట రుణాలను, మత్స్య కారులకు, గొర్ల కాపరులకు ఈసారి విరివిగా రుణాలు అందించాలని, అలాగే యస్సి, యస్టి, మైనారిటీ లకు సంబందించిన పెండింగ్ రుణాలను వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు ఆదేశించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదికలలో రైతులతో సమావేశాలు నిర్వహించి పంట రుణాల వివరాలను సేకరించి అందజేయాలని సూచించారు. మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు కూడా వారి పరిధిలో పూర్తి వివరాలు సేకరించి అందించాలని సూచించారు. బ్యాంకుల వారిగా అన్ని శాఖల బ్యాంక్ మేనేజర్లతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చూడాలని బ్యాంకర్లకు, అధికారులకు కలెక్టర్ సూచించారు.సమావేశ అనంతరం గత సంవత్సరం అత్యుత్తమ సేవలు అందించిన బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఇందులో శ్రీరామ కృష్ణ, అనుప్రభ, తరుణీ బాయి, సుధా ప్రమీల, రఘునందన్ గౌడ్, శ్రీనివాస రావు, శివరామ కృష్ణ తదితరులు ప్రశంస పత్రాలను పొందారు. ఈనెల ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా రాత్రి 2:00 గంటల వరకు ప్రత్యేక సేవలందించిన వికారాబాద్ యస్ బి ఐ మేనేజర్ బి. ఆర్. నాయక్ కు కలెక్టర్ ప్రత్యేక ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎల్డిఎమ్ రాంబాబు, ఆర్బీఐ ఎల్డిఓ తేజ్ దీప్ బహరా, నాబార్డ్ డిడియం ప్రవీణ్ కుమార్, ఎస్బిఐ ఆర్ యం. శ్రీరామ కృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సయ్యద్ యూసఫ్ అలీ, డి ఆర్ డి ఓ కృష్ణన్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రక్షణ పథకాలపై అవగాహన కార్యక్రమాలు



బోనకల్ , ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్బిఐ బ్యాంక్ ఖాతాదారులకు ఆటో డ్రైవర్లకు ,పంచాయతీ కార్మికులకు అలాగే వివిధ వర్గాల ప్రజలకు సామాజిక రక్షణ పథకాల గురించి బేసిక్స్ సబ్ కె సిఆర్ఓ బండి జవహర్ లాల్ ఖాతాదారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 30 మంది ఖాతాదారులకు బీమా చేయించి పత్రాలు అందజేయడం జరిగింది. కేవలం 20 రూపాయల వార్షిక ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా పొందవచ్చని వారు తెలిపారు. అదేవిధంగా బోనకల్ సర్పంచ్ సైదా నాయక్ ను కలిసి ఈ యొక్క సామాజిక పథకాల గురించి వివరించి ప్రజలను చైతన్య పరచవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం మూడు సామాజిక భద్రతా పథకాలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ,అటల్ పెన్షన్ యోజన పథకాలు ప్రకటించారు. ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన అనేది ప్రమాద బీమా పథకం. పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినా లేదా వైకల్యం పొందినా ఈ పథకం అండగా ఉంటుందని, కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుందని ,సంవత్సరానికి ఒక్కసారి పునరుద్ధ రించుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజనలో చేరొచ్చు. ఇందుకోసం ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉంటే, అప్పుడు మీరు ఏదైనా ఒక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరాల్సి ఉంటుంది. ఈ పథకానికి వర్తించే ప్రీమియంను ఇటీవలే ప్రభుత్వం పెంచింది. ఏడాదికి రూ. 12 నుంచి రూ. 20కి పెంచింది. దీంతో పాటు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన ప్రీమియంను కూడా పెంచారు. ఇంతకు ముందు పీఎంజేజేబీవై ప్రీమియం రూ. 330 ఉంటే ఇప్పుడు దాన్ని రూ. 436కి పెంచింది. ఈ పథకానికి 2 లక్షల జీవిత బీమా ఉంటుంది. 18 నుండి 50 సంవత్సరాల లోపు వారికి ఈ పాలసీ ఉంటుంది. రెండు పథకాలకు కలిపి రోజుకి రూ. 1.25 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. దీనికిగాను 4 లక్షల బీమా ఉంటుంది. చెల్లింపులకు ఆటో డెబిట్ ఆప్షన్ అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి బీమా పథకం అమలు చేస్తారు. ఎవరైనా చందాదారుడు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాల ఉన్నా ఒక్క బ్యాంక్ ద్వారా ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ఈ సందర్భంగా సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ,ఇంకా వీటి గురించి పూర్తి వివరాలకు దగ్గరలోని ఎస్బిఐ సేవా కేంద్రంలో సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ సైదా నాయక్ , సబ్ కే సి ఆర్ ఓ జవహర్ లాల్, ఎస్బిఐ సేవ కేంద్రం నిర్వాహకులు యార్లగడ్డ శ్రీనివాసరావు ,మురళి ,గోపి, పంచాయతీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ సెంటర్ ప్రారంభించిన కేంద్ర పర్యటక శాఖ మంత్రి దేవి సింగ్ చౌహాన్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర పర్యటక శాఖ మంత్రి దేవి సింగ్ చౌహన్ అబ్దుల్లాపూర్మెట్ తుర్కయాంజల్ పురపాలక సంఘ పరిధిలోని వార్డు సెంటర్ ఇంజాపూర్ గ్రామంలో కోవిడ్ వాక్సిన్ సెంటర్ ను పరిశీలించడం జరిగింది. ఒక నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం ఒక్కో పార్లమెంటు నియోజవర్గానికి ఒక కేంద్రమంత్రి కేటాయించారు అందులో భాగంగానే దేవి సింగ్ చౌహాన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు అనంతరం దేవి సింగ్ చౌహాన్ మాట్లాడుతూ. 2020కరోనా మహమ్మారి భూతం ప్రపంచాన్ని పీడిస్తున్న సందర్భంలో హెల్త్ సంబంధించిన పరికరాలు లేకపోయినా 9 నెలల వ్యవధిలోనే వ్యాక్సిన్ తయారుచేసి 20030 కోట్ల వ్యాక్సిన్ నరేంద్ర మోడీ హయాంలో వేయించడం జరిగింది. భారతదేశం తయారుచేసిన కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రపంచ దేశాలు వినియోగించడం గర్వకారణమని అన్నారు బిజెపి సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు నరేంద్ర మోడీ హయాంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలిపారు రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని అమలు కాకుండా చేస్తున్నారా అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,వనపర్తి జిల్లా అధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్, సీనియర్ నాయకులు దయానంద్ గౌడ్,పో రెడ్డి అర్జున్ రెడ్డి,లచ్చిరెడ్డి,పొట్టి రాములు,పోరెడ్డి నరసింహారెడ్డి, బచ్చిగళ్ళ రమేష్,అంజయ్య యాదవ్,తుళ్ళ నరసింహ గౌడ్, రామ్ రెడ్డి,కార్తీక్ గౌడ్,కొండు పురుషోత్తం,దేవేందర్,ప్రేమ్ సాయి,రజిని శ్రీకాంత్ రెడ్డి,మైలారం బాబు ఆశ వర్కర్ ఎమ్మార్వో అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విఘ్ననాయకుడిని భక్తి శ్రద్ధలతో కొలుచుకునే శుభదినం ఆసన్నమైంది : కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి– ప్రజా పాలన/ ఆగస్ట్ 30 : ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్న బొజ్జ గణపయ్యను కొలిచే శుభతరుణం వచ్చేసిందని, ముక్కోటి దేవతల్లో తొలి పూజలు అందుకొనే ఆది దేవుడు విఘ్ననాయకుడిని భక్తి శ్రద్ధలతో కొలుచుకునే శుభదినమని మట్టి గణపతి అయిన ఆ మహా గణపతిని పూజించుకుందామని కార్పొరేటర్ హమీద్ పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేవలం మట్టి గణపతులను పూజించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి కోరారు. ప్లాస్టిక్ మన జీవనశైలిలో భాగమై పోయిందని, సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. ఎవ్వరు కూడా ప్లాస్టిక్ పారిస్ తో చేసిన వినాయక ప్రతిమలను కొనుగోలు చెయ్యకుండా, కేవలం మట్టి వినాయక విగ్రహలను పూజించి, ఆ భగవంతుడి కృపను పొందాలని కోరారు. వినాయక చవితి పండుగ చాలా ప్రత్యేకమైన పండుగ అని, పిల్లలకు పెద్దలకు కూడా చాలా ఇష్టమైన పండుగ వినాయక చవితి పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ సెక్రటరీ బలరాం యాదవ్, శ్రీనివాస్ చౌదరి, కవిటి లక్ష్మి, తాడెం మహేందర్, తిరుపతి యాదవ్, డా మల్లేష్ యాదవ్, కృష్ణ సాగర్, శ్రీను, కాశెట్టి అంజి, డా రమేష్, మంగమ్మ, యాదగిరి, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, శివ కుమార్, వెంకట రమణ, కృష్ణ యాదవ్, ప్రసాద్, హనుమంత రెడ్డి, అవదీష్ నారాయణ, బంగారు రెడ్డి, శివ రెడ్డి, వెంకట రామయ్య, వివి రావు, రఫీ, సంతోష్, టీఆరెస్వి అభి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఆగస్టు30 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోప్రెస్ క్లబ్ ఆవరణలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరోత్తంరెడ్డి,మాజీ అధ్యక్షులు పల్లె మహేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, ఏవి శ్రీధర్ రావు, కోశాధికారి యాదగిరి, కార్యనిర్వాహణ కార్యదర్శి ఎం అశోక్, సలహాదారులు రాంప్రసాద్ శర్మ, వడ్డేపల్లి కిషోర్, చిలుకానగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్ ,సూరం శంకర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్ రెడ్డి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మార్నేని ఫణీందర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఆసరా పంపిణి



మధిర రూరల్ ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడు దెందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ఆదర్శంగా తీసుకొని ఆ రాష్ట్రాల్లో తెలంగాణను ఎప్పుడు మర్చిపోలేని సంక్షేమ ఫలాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి అన్ని వర్గాలు కలుపుకుంటూ అందరికీ అందుబాటులో ఉండే సంక్షేమ ఫలాలు తీసుకొస్తున్నాయని కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు వెన్నంట ఉంటూ తెలంగాణకు మద్దతిస్తున్నాయని వారు తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న ఆర్డిఓ ను సస్పెండ్ చేయాలని రాస్తారోకో



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 30 (ప్రజాపాలన, ప్రతినిధి) : అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆసిఫాబాద్ ఆర్డిఓ పై చర్యలు తీసుకోవాలని, వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంతర్రాష్ట్ర రహదారి పై మూడు గంటల పాటు పెద్ద ఎత్తున రాస్తా రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కొట్నాక విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా లోని వాంకిడి మండలంలో జాతీయ రహదారి విస్తీర్ణంలో భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయలేదని, అంబా రావు గూడెంలో నాలుగు ఎకరాల భూమి బినామీ పేర్ల మీద 14 ఎకరాలు అక్రమంగా పట్టా చేశారని భూములలో తలదూర్చి వివాదాలు సృష్టించి, రెండు వర్గాలకు నోటీసులు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమికి ఐదు లక్షలు తీసుకొని ఓ వ్యక్తికి ఓ ఆర్జి ఇచ్చిన సంఘటన సైతం ఉందన్నారు. అదేవిధంగా ఆసిఫాబాద్ మండలంలోని జన కపూర్ శివారులో 163 సర్వే నంబర్లు నాగరాజు అనే బిల్డర్ తో చేతులు కలిపి ఎకరం చిల్లర భూమిలో లే అవుట్ పర్మిషన్ లేకుండా గవర్నమెంట్కురావాల్సిన ఆదాయానికి గండి కొట్టి అన్ని ప్లాట్లను నాలా పర్మిషన్ ఇచ్చి లబ్ధి పొందాడని, మరో వ్యక్తికి తాతల తండ్రుల కాలం నుండి ఉన్న భూమిని ఎవరికీ కాకుండా చేస్తా అని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదివాసి జిల్లాలో పనిచేస్తూ అమాయక ఆదివాసులనే మోసం చేయడం సిగ్గుచేటని, కొందరు అధికారులతో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నాడని, ఆదివాసి అమాయక ప్రజలను అన్ని విధాలుగా భూ మోసం చేస్తున్నాడని అన్నారు. రాస్తారోకో చేస్తున్న నాయకుల వద్దకు డిఆర్ఓ కథం సురేష్ వచ్చి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పొంగి పోతున్న పట్టించుకోని అధికారులు



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: ఆదిభట్ల మున్సిపాలిటీ 15త్ వార్డులు మడిప్రోజు బ్రహ్మచారి ఇంటి వద్ద రావుల రాజమ్మ ఇంటి వద్ద తక్కలపల్లి ప్రేమలమ్మ రావుల పోచయ్య షబ్బీర్ ఇంటివద్ద మురికినాలలో పొంగిపొరుగుతున్న అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లిన అలా వచ్చి ఇలా కుతూమంత్రంగా చేసి వెళ్లిపోతున్నారు కమిషనర్ దృష్టి కూడా తీసుకెళ్లాం అయినా పట్టించుకోవడం లేదు ఈ శాశ్వత పరిష్కారం లేనియెడల కనీసం కౌన్సిలర్స్ కూడా పట్టించుకోలేని పరిస్థితి పొంగల్ పొందుతున్న మోరీలతో ఎంతోమంది పిల్లలు పెద్దలు ఈ మురికి వల్ల అస్వస్థత గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మోడీ పాలనలో రైతులకు నకిలీ విత్తనాలు కష్టాలు కన్నీళ్లే మిగిలాయి: గోవిందరావు..



పాలేరు ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి: నేలకొండపల్లి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవన్లో కనుక బండి సీతారాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు సమావేశంలో సెప్టెంబర్ ఒకటవ తేదీన డిమాండ్స్ డే సభ.ను విజయవంతం చేయాలి అఖిలభారత కిసాన్ సభ ఆధ్వర్యంలో గత నాలుగు దశాబ్దాలుగా సెప్టెంబర్ ఒకటో తేదీన డిమాండ్స్ డే నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఈరోజు నేలకొండపల్లి మండలంలో రైతు సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు ఒకటో తేదీ డిమాండ్స్ డే ను విజయవంతం చేయాలని రైతులను కోరారు. ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని. నకిలీ విత్తనాల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకొని. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని, పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలని,విద్యుత్ సవరణ చట్టం 22 ను ఉపసంహరించాలని, 57 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకి ,కౌలు రైతులకు 10000 పెన్షన్ ఇవ్వాలని, రైతు ఉద్యమంలో మరణించిన 750 మంది అమరుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని,రైతు అమరులకు స్మారక చిహ్నం నిర్మించాలని,రైతు ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన 80 వేల కేసులను ఉపసంహరించుకోవాలని, రైతుల రుణాలను ఏకకాలంలో రద్దు చేయాలని, రైతుకు రుణ విముక్తి చట్టాన్ని చేయాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని,నకిలీ పాలు సరఫరాను అరికట్టి లీటర్ లని డిమాండ్స్ డే సందర్భంగా ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి,కలెక్టర్,ఆర్డీవో,తాసిల్దార్, వ్యవసాయ అధికారి కార్యాలయం ల ముందు ధర్నా నిర్వహించి, సంబంధిత అధికారులకు మెమొరండా ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి బానుప్రసాద్, నాయకులు మీడి కంటి వెంకటరెడ్డి బాగం నరసింహారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9866027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |


## పశుమాముల గ్రామంలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కబ్జాల నుండి రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి మెమోరండం



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ,పసు మామూల, గ్రామంలోని సర్వే నెంబర్ 444,386,,137 లో ప్రభుత్వ భూములను స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రస్తుతం ప్రజాప్రతినిధులు, మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, కలసి లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను, రెవిన్యూ అధికారుల కండ్లు కప్పి వెంచర్లు వేసి ప్లాట్లుగా మార్చివేసి అమ్ముకుంటున్నారు. అధికార బలంతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. ఈ మండలంలో ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములు దండిగా ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఎమ్మార్వోలు స్థిరంగా ఉండకపోవడం వల్ల వచ్చిన ఎమ్మార్వో ఎన్ని రోజులు ఉంటాడో తెలియదు. వాళ్ల మార్పిడి వల్ల కబ్జాదారులకి మంచి అవకాశం దొరకడంతో భారీగా కబ్జాలకు పాల్పడుతున్నారు. కావున ఈ భూములను రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జా దారం నుంచి రక్షించాలని సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి నిర్మల్ నరసింహ కోరారు. సర్వే నెంబరు 137 ప్రభుత్వ భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రోడ్లు ప్లాట్లుగా మార్చుతున్నారు. సర్వేనెంబర్ 444 ప్రభుత్వ భూమిలో ఇప్పటికే కొంత భూమి అన్యక్రాంతం అయింది. ప్రస్తుతం నాలుగు ఎకరాలలో భారీ వెంచర్ చేసి ప్లాట్ చేసి అమ్ముకుంటున్నారు. 386/1/4 ప్రభుత్వ భూములు ఇందులో కూడా ప్లాట్ చేసి అమ్ముకుంటున్నారు. కావున ఈ భూములన్నీ కబ్జాదారుల నుంచి రక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండె శివకుమార్ , జి. విక్రమ్, దళిత నాయకులు బి, రాములు, సుభాష్, ఎమ్మార్వోకి మెమోరాండం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి అవగాహన సదస్సు



బోనకల్,ఆగస్టు 30 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గ్రామాలలో,ప్రతినెల చివర్లో ఎస్సీ ఎస్టీ కాలనీలలో అంటరానితనం గురించి మండల అధికారులు ఎమ్మార్వో , ఎంపీడీవో , ఎస్ఐ ,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వాళ్ళు ఈ నాలుగు, ఐదు శాఖల అధికారులు కలిసి ఆ గ్రామాలలో కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి వాళ్ళకేమైనా ఇబ్బందులు, సమస్యలు, ఉన్నాయా కులం పరంగా గాని చట్టపరంగా, రెవిన్యూ పరంగా వాళ్లకు ఏమైనా ఇబ్బందులు,ఉన్నాయా అని అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి వాళ్ళకి తెలియపరుస్తూ వాళ్లకు అవగాహన కల్పించడానికి మండల అధికారులు ఈ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ గుడ్డూరు ఉమా, ఎమ్మార్వో రావురి రాధిక, ఆర్ ఐ లక్ష్మణ్ , ఎస్సీ హాస్టల్ వార్డెన్ మార్తమ్మ , ఏ ఎస్ఐ బాల స్వామి , పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక కార్యదర్శిగా కల్లూరు గ్రామ సర్పంచ్ అంజయ్య



కోరుట్ల, ఆగస్టు 30 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లాలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన రైతు ఐక్యవేదిక నూతన కార్యవర్గం లో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన నల్ల రమేష్ రెడ్డి ఎన్నికకాగా కల్లూరు గ్రామానికి చెందిన వనతడుపుల అంజయ్యను జిల్లా కార్యదర్శి గా ఎంపిక చేసినట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన రైతుబంధు జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావు, దారి శెట్టి రాజేష్ , పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, మారు సాయి రెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బండి భూమన్న,మరియు ఆదిరెడ్డి లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువులు రైతు సంఘం నాయకులు జిల్లా రైతులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం ను కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ సంజయ్ లు అభినందనలు తెలియజేశారు.

## మున్సిపాలిటీలో వినాయకుడి విగ్రహాలు పంపిణీ

మధిర ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ సూచనలతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మున్సిపాలిటీ నందు మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మునిసిపల్ కమీషనర్ రమాదేవి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వినాయక చవితి పండగను మట్టి వినాయకుడు విగ్రహాలతో జరుపుకోవాలని వారు తెలిపారు అందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఆరోగ్యమును మహాభాగ్యం అంటూ అందరూ వినాయక చవితి భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని వారి తెలిపారు కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు , 18 వార్డ్ కౌన్సిలర్ రజని , 22 వ వార్డు కౌన్సిలర్ కట్ట గాంధీ ,టిఆర్ఎస్ నాయకులు కపిలవాయి జగన్ మోహన్ , మున్సిపల్ ఏయ్ నరేష్ రెడ్డి , ఆర్ పి లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోనాయిగూడెం ఆరుబయట మల విసర్జన రహిత గ్రామం దిశాగా అధికారుల ఇంటింటా సర్వే..



పాలేరు ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి ఓడీఎఫ్ గ్రామంలో మల విసర్జన గ్రామంలో ఇంటింటా సర్వే చేపట్టారు. మండలం లోని కోనాయిగూడెం లో మంగళవారం కూసుమంచి మండల అధికారులు సర్వే నిర్వహించారు. మొత్తం 318 ఇళ్ల ను ఆరు బృందాలు సర్వే చేశారు. మరుగుదోడ్లు. ఇంకుడు గుంతల నిర్వహణ, చెత్త సేకరణ తదితర అంశాల పై సర్వే చేపట్టారు. అంగన్వాడీ కేంద్రం. ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య ఉప కేంద్రాలల్లో పారిశుద్యం పై వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో నిర్దేశించిన అంశాల వారీగా బృందం సభ్యులు నివేదిక ను సిద్ధం చేస్తున్నారు. ఈ సర్వేలో టీమ్ సభ్యులు కూసుమంచి మండల పంచాయతీ అధికారి పూర్ణచంద్రావు. మండల విద్యాశాఖాధికారి రామాచారీ, ఐకేపీ ఏపీయం సత్యవర్ధన్, సర్పంచ్ పెంటమక పుల్లమ్మ. సీఆర్పీ లు కె.వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్మోరా. డి.పుష్పావతి, టి.శ్రీనివాసరావు. పంచాయతీ కార్యదర్శి బోళ్ల వీరబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది జగన్నాథం. గ్రామదీపిక కొమ్మినేని పుష్పావతి, అంగన్వాడీ టీచర్,వడ్లమూడి నాగమణి. ఆశా కార్యకర్త చెరుకుపల్లి బేబి, మల్టీపర్పస్ వర్కర్స్ బొడ్డు ఆంజనేయులు. కస్తాల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు



మధిర ఆగస్టు 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుస్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు వినాయక చవితి ఉత్సవాలు అత్యంత ఘనంగానిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా ప్రైమరీ విద్యార్థులు గణపతి ఆవిర్భావాన్ని నాటక రూపం లో ప్రదర్శించారు. దేవిశెట్టి. సాయి మణికంఠ శివుని పాత్ర అద్భుతంగా ప్రదర్శించాడు. అమర. చాతుర్య పార్వతి పాత్రను పోషించగా, బాల గణపతిగా బొల్లు. మోక్షిత్ కుమార్,కుమార స్వామి గా చలువాది. యోజిత్ నటించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అందరకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసారు. డీన్. ఎస్ . రమేష్, సి బ్యాచ్ ఇంచార్జి జి. నరేష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ శ్రీ. మల్లెంపాటి. శ్రీధర్, మరియు. డైరెక్టెస్ శ్రీమతి. మల్లెంపాటి. శ్రీవిద్య విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియచేసారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఉద్యోగ సంఘాల నిర్మాణం



బిఎస్. రాములు
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ చైర్మన్

పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. 21 మార్చి 1977న ఎమర్జెన్సీ ఎత్తివేయబడింది. 21 నెలల పాటు దేశంలో ఎమర్జెన్సీ చీకట్లో మగ్గిపోయింది. మార్చి 23న మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా, బాబూ జగ్జీవన్‌రామ్ ఉప ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. దేశమంతటా ఉద్యమ పవనాలు వీస్తున్నాయి. అదే సమయంలో మేము వార్డెన్‌ల సంఘ నిర్మాణాన్ని వేగవంతం చేశాము.

***పార్లమెంటు ఎన్నికలు 1977:***

1977 ఫిబ్రవరిలో ఎమర్జెన్సీ ఉండగానే ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించింది. అప్పటికి పార్లమెంటు ఐదు సంవత్సరాలు ముగిసి ఆరు సంవత్సరాలు గడిచాయి. పార్లమెంటు కాలం కేవలం ఐదు సంవత్సరాలే. ఒక సంవత్సరం అలా ఇందిరాగాంధీ పార్లమెంటు కాలాన్ని పొడిగించింది. ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి రావడంతో ఇంటెలిజెన్స్ రిపోర్టులు తీసుకుని తాము గెలుస్తామని బరోసా దొరకడంతో ఎన్నికలు ప్రకటించింది. 1975లో అలహాబాద్ కోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లనేరదని, ఆరు సంవత్సరాలపాటు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని నిషేధిస్తూ తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టుకు వెళ్తే వి.ఆర్. కృష్ణయ్య ఆ తీర్పును సమర్థిస్తూ తీర్పును వెలువరించారు. దాంతో ఇందిరాగాంధీ రాజ్యాంగ సవరణ చేశారు. అది ముందు తేదీ నుండి అమలులోకి వచ్చేటట్టు పేర్కొన్నారు. అంతా ఆమె ఇష్టారాజ్యంగా మారిపోయింది. లక్షలాదిమంది చిత్రహింసలకు గురయ్యారు. ఢిల్లీ పరిసరాలు ఎన్నో నిర్మాణాలు, ఇండ్లు కూలగొట్టబడ్డాయి. బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు.

ప్రజల్లో భయంతోపాటు, తీవ్రమైన తిరుగుబాటు, ద్వేషభావం పెరుగుతూ వచ్చింది. జైళ్ళల్లో ఉన్న నాయకులు జైళ్లల్లోనే రహస్యంగా సంప్రదింపులు చేస్తున్నారు. ఆర్.ఎస్.ఎస్. వాళ్ళు, కమ్యూనిస్టులు, నక్సలైట్లు ఒకే జైలులో ఉండడంవల్ల వారిమధ్య అనేక చర్చలు జరిగాయి. ఒకస్థాయిలో ఇందిరాగాంధీ పట్ల వ్యతిరేకతపట్ల ఏకీభావం కుదిరింది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కలిసి పనిచేయాలనుకున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జైలునుండి తప్పించుకొని బయట రహస్యంగా ప్రచారం చేశాడు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వెంగళరావు నక్సలైట్ల పేరిట ఎమర్జెన్సీలో వందలాదిమందిని ఎన్‌కౌంటర్ పేరిట చంపించాడు. దేశమంతటా భగ్గున మండటానికి నివ్వురుగప్పిన నిప్పులా పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఆ సమయంలో ఎమర్జెన్సీ తొలగించడంతో రెండోసారి స్వాతంత్య్రం వచ్చినట్టుగా కోట్లాది ప్రజలు భావించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో మరోస్వాతంత్య్ర పోరాటం ఇచ్చిన నినాదంతో దేశం దద్దరిల్లింది. ఇందిరాగాంధికి వ్యతిరేకంగా అందరూ, అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అందరిని కలిపే ప్రయత్నం చేశారు. భారతీయ జనసంఘ్, సిండికేట్ కాంగ్రెస్, లోహియా సోషలిస్టు పార్టీ, సిపిఎం తదితరులు ఒక్కటయ్యారు. కాంగ్రెసునుంచి 55 మంది ఎంపీలతో చీలి బాబూ జగ్జీవన్‌రామ్ కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ పేరుతో పార్టీని చీల్చి వీరితో కలిశారు. వీరంతా కలిసి జనతా పార్టీ పేరుతో ఒక్కటయ్యారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, నీలం సంజీవరెడ్డి, బాబూ జగ్జీవన్‌రామ్, అటల్‌బిహారి వాజ్‌పేయి, డిఎంకె కరుణానిధి, సిపిఎం నాయకులు కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు. కలిసి ప్రచారం చేశారు. భారతదేశమంతటా ఇందిరాగాంధికి వ్యతిరేక పవనాలు వీచాయి. జనతాపార్టీ మెజార్టీ సీట్లల్లో గెలిచింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో నీలం సంజీవరెడ్డి ఒక్కడే గెలిచాడు. మిగతా 41 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. మెజారిటీ సీట్లు రావడంతో జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. ఆనాటి రాష్ట్రపతి మొరార్జీ దేశాయ్ చేత ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. బాబూ జగ్జీవన్‌రామ్ ఉప ప్రధానిగా ప్రమాణం స్వీకరించారు. అప్పుడు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో జార్జి ఫెర్నాండేజ్‌ను గొలుసులతో బంధించిన అట్టలను ఊరేగింపు తీసి ఎన్నికల్లో ప్రచారం చేశారు. అప్పటికి ఎన్నికలు అయ్యేదాక కూడా జార్జి ఫెర్నాండేజ్ జైల్లోనే ఉన్నాడు. జైలునుండే గొప్ప మెజారిటీతో గెలిచాడు.

**ఉద్యమ సంఘాలు:**

అలా 1977లో జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక విప్లవోద్యమ కార్యక్రమాలు పెరిగాయి. తొలుత పేదల విముక్తి, పేదల రాజ్యం, సోషలిజం అనే స్థూలమైన అవగాహనే ఉండేది. చదివే క్రమంలో సిద్ధాంత గాఢత పెరుగుతూ వచ్చింది. తెలంగాణలో ఆచరణ ఎక్కువగా సిద్ధాంత అధ్యయనం తక్కువగా సాగుతూ వచ్చింది. జనం ఆయా సమస్యలకు ఉద్యమించడంలో భాగంగా ముందుకు సాగింది. ఎక్కడికక్కడ ప్రజలు స్వేచ్ఛా వాయువులతో ఉద్యమాల్లో కదలడం ప్రారంభించారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్




యాదాద్రి భువనగిరి జిల్లా 30 ఆగష్టు ప్రజాపాలన: ఆదర్శ యూత్ అసోసియేషన్ వినాయక మండపం ను రోటరీ క్లబ్ కార్యదర్శి రామకృష్ణా రెడ్డి బొమ్మాయిపల్లి లో ప్రారంభించారు. భువనగిరి జిల్లా రోటరీ క్లబ్ కార్యదర్శి వారాల రామకృష్ణారెడ్డి -సునీత దంపతుల స్వీయ దాతృత్వంలో బొమ్మాయి పల్లి గ్రామంలో వినాయక మండపం ను నిర్మించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు మండపం ను ప్రారంభించి ఆదర్శ యూత్ అసోసియేషన్ కు వితరణ చేశారు. రోటరీ క్లబ్ కార్యదర్శి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపం ను దాదాపు రూ.70,000 లతో నిర్మించి ఆదర్శ యూత్ అసోసియేషన్ కు వితరణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ మరియు మెంబర్షిప్ ఎక్సటెన్షన్ తెలంగాణ డా.ఎంపల్ల బుచ్చి రెడ్డి, అధ్యక్షులు మందడి వెంకట్ రెడ్డి పోర్ట్,అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి , వారాల రామకృష్ణారెడ్డి, చిల్కురి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు, కోశాధికారి సాబన్కార్ వెంకటేశ్,ఆదర్శ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, బొమ్మాయి పల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వినాయక మండపం ను నిర్మించిన అసోసియేషన్ కు వితరణ చేసిన రామకృష్ణారెడ్డి -సునీత దంపతులకు పలువురు యువకులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంట్రాక్ట్ క్యారేజ్ వెహికల్స్ కు టాక్స్ మినహాయింపు ఇవ్వాలి: తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):ఖైరతాబాద్ ఆర్ టి ఏ ఆఫీసులో తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ తరపున కాంట్రాక్ట్ క్యారేజ్ వెహికల్స్ మీద విధించిన టాక్స్ కి మినహాయింపు ఇవ్వాలి అని ఆ అసోసియేషన్ సభ్యులు మెమోరాండం సమర్పించారు. తెలంగాణ వచ్చిన తర్వాత మా బతుకులు బాగుపడతాయి అని ఆశించిన మాకు తెలంగాణ ప్రభుత్వం కన్నీళ్లే మిగులుస్తుంది అని, తెలంగాణ ముఖ్యమంత్రి మరియు అధికారులు విచక్షణ లేకుండా మా తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ మీద దీని ద్వారా బతికే ఎన్నో కుటుంబాలను రోడ్డుకు ఈడ్చే పరిస్థితులు తెస్తున్నారని దానికి నిదర్శనం కాంట్రాక్ట్ క్యారేజ్ వెహికల్స్ మీద విధించిన టాక్స్ ద్వారా ఎంతోమంది కాంట్రాక్ట్ క్యారేజ్ ఆపరేటర్స్ ఇప్పుడు రోడ్డున పడవలసిన పరిస్థితులు దాపరిచాయని అన్నారు. ఈ సందర్భంగా తమ డిమాండ్ లను ప్రభుత్వం ముందుంచారు వారి ప్రధానంగా మా డిమాండ్లు

1)వెంటనే పెంచిన టాక్స్ లను తగ్గించాలి,

2)గ్రీన్ టాక్స్ లను ఎత్తివేయాలి,

3)ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్నప్పుడు ఎలాగైతే అప్పటి ప్రభుత్వాలు పక్క రాష్ట్రాల రవాణాకి ఇచ్చిన టాక్స్ ఎక్సంప్షన్ కొనసాగించాలి అని ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా తాము ఆందోళనలకు దిగి రాబోయే ఎన్నికలలో తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం నేర్పి తీరుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి



మధిర ఆగష్టు 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లిసూరం సెట్టి కిషోర్‌లి మాట్లాడుతూ మండల లో,పట్టణంలో అనేక మంది నిరుపేదలు 57 సంవత్సరాలు నిండి ఎటువంటి ఉపాధిలేక కాలం వేళ్ళ దీస్తున్నారు అలాంటి వారికి ఆసరా పెన్షన్లు మంజూరు కాలేదు.. ఇప్పుడు ఏదో కొంత మందికి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసి మిగతా వాళ్లకు పెన్షన్లు మంజూరు చేయలేదు.మళ్ళీ 4 సంవత్సరాల తరువాత పెన్షన్లు మంజూరు చేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షన్ లు రాని వారికి వెంటనే 30 తేదీ లోపు అప్లై చేసుకోండి అని చెప్పి సైట్ క్లోజ్ చేసినారు.. వికలాంగులు,వితంతువులు,వృద్ధులు మీసేవ చుట్టూ తిరుగుతున్నారు.. ప్రభుత్వం వారు వెంటనే సైట్ ఓపెన్ చేయాలి అని అలాగే అప్లై చేసుకోడానికి మరింత సమయం కేటాయించాలి అని,ఇప్పుడు అప్లై చేసుకున్న వారితో పాటు ఇంతకు ముందు మీ సేవలో అప్లై చేసుకున్న పేదలకు వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ పత్రికా సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి మదిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి మండల సేవాదళ్ అధ్యక్షుడు లిఆదూరి శీనులి మధిర పట్టణ మైనార్టీసెల అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షుడు లికోట నాగరాజు,ఆదిమూలం శ్రీనివాసరావులి మొదలగువారు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ మరియు "మా" ఇ.ఎన్.టి...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చి ఇ.ఎన్.టి వైద్యం చేయించుకోలేని వారికి శుభవార్త. అలాంటి వారికోసం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ (రోటరీ డిస్ట్రిక్ట్ 3150) ఆధ్వర్యంలో మొబైల్ ఇ.ఎన్.టి హియరింగ్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించారు. దీనికి "మా" ఇ.ఎన్.టి సహాయ సహకారాలు అందిస్తోంది. నిరుపేదలు, గ్రామీణ ప్రాంతాల వారికి ఈ మొబైల్ ఇ.ఎన్.టి హియరింగ్ స్క్రీనింగ్ వ్యాన్ ఎంతగానో ఉపయోగపడుతుంది.ఒక ఇ.ఎన్.టి డాక్టర్, టెక్నికల్ టీం, ఆడియాలజిస్ట్ ఈ వ్యాన్ లో అందుబాటులో ఉంటారు. వారు రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు. పీహెచ్ సీలు, గ్రామీణ ప్రాంతాల్లో ఈ మొబైల్ వ్యాన్ సహాయంతో స్క్రీనింగ్ జరుపుతారు. దీని ద్వారా పిల్లల్లో వినికిడి సమస్యలు త్వరగా గుర్తించేందుకు వీలు కలుగుతుంది. వారికి అవసరమైన ట్రీట్ మెంట్ సకాలంలో అవకాశం ఉంటుంది. పి.డి.జి అనిరుధ రాయ్ చౌధురి (రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్, ఎలక్ట్) చేతుల మీదుగా మొబైల్ ఇ.ఎన్.టి హియరింగ్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభమైంది. సునీత జి కుమార్ ("మా" ఇ.ఎన్.టి సి.ఎం.డి), డిజీ రాజ శేఖర్ రెడ్డి, డీజీఈ శంకర్ రెడ్డి, డీజీఎన్ శరత్ చౌదరి, పీడీజీ రవి వడ్లమాని, పీడీజీ రవీ దోత్రే, పీడీజీ సంగ్రామ్ పాటిల్, డి.ఆర్.ఎఫ్.సి పీడీజీ రమేష్ వంగల, పీడీజీ హన్మంత్ రెడ్డి, ఆర్ టీన్ సాయి కుమార్, ఆర్ టిఎన్ ఉదయ్ పిళని తదితరులు ఇందులో పాల్గొన్నారు. వినికిడి సమస్యలు ఉన్న చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ మొబైల్ వ్యాన్ దోహదపడుతుందని "మా" ఇ.ఎన్.టీ సిఎండి సునిత జి కుమార్ వెల్లడించారు. రోటరీ ఇంటర్నేషనల్ చొరవను ప్రశంసించారు.

## సర్పంచ్ మేడిశెట్టి లీలావతి ఆధ్వర్యంలో ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులు పంపిణీ



మధిర రూరల్ 30 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడుమాటూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మేడిశెట్టి లీలావతి గ్రామంలోని కొత్తగా మంజూరై ఆసరా పింఛన్ లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను, మంజూరి పత్రాలను లబ్ధిదారులు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకు రైతులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశం లోనే ఆదర్శంగా తెలంగాణ ఆదర్శం తీసుకుంటున్నారని అన్ని .వర్గాల ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ కృష్ణారెడ్డి , ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరావు,మాజీ ఎంపీటీసీ మేడిశెట్టి నాగేశ్వరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆసరా పెన్షన్స్ గుర్తింపు కార్డులు పంపిణీ



మధిర రూరల్ ఆగష్టు 30 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడునక్కలగరుబు గ్రామంలో పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మునగ వెంకట్రావమ్మ గ్రామంలోని కొత్తగా మంజూరైన18 ఆసరా పింఛన్ లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను, మంజూరి పత్రాలను లబ్ధిదారులు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం సంక్షేమ ఫలాలు అందిస్తూ రైతుకు వెన్నెముకగా అన్ని వర్గాలను ప్రజలు కలుగుతుంది తెలంగాణ ప్రభుత్వం దేశంలోని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నా రు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ హేమలత టిఆర్ఎస్ నాయకులు వీరబాబు, గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన జడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఆగష్టు తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి :సానుభూతిని తెలియజేసిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన మైలారం సుష్మ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసుకున్న జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ఈరోజు లింగంపల్లి గ్రామానికి విచ్చేసి పార్థివ దేహం పై పూలమాలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, నిర్లక్ష్యంగా వ్యవహరించి అమాయక మహిళల ప్రాణాలను తీసిన డాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు, అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఎంపీటీసీ జయానందం, స్థానిక సర్పంచ్ వినోద మూర్తి , ఉప సర్పంచ్ స్వాతి విష్ణు, ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, ఐలయ్య ,కరుణాకర్ రెడ్డి,ప్రవీణ్,కృష్ణ,వెంకటేష్,బుర శివ, కిష్టయ్య, మరియు వివిధ పార్టీల నాయకులు కిషన్ రెడ్డి,శ్రీనివాస్,మహేందర్, గ్రామ ప్రజలు ,బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

## జోగన్‌పల్లిలో పౌర హక్కుల దినోత్సవం



కోరుట్ల, ఆగస్టు 30 ( ప్రజాపాలన ప్రతినిధి ):కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో మంగళ వారం రోజున పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల మండలానికి సంబంధించిన రెవెన్యు అధికారులు గ్రామానికి విచ్చేసి పౌర హక్కుల గురించి వివరించారు. సమాజంలో అందరూ సమానమని, అంటరాని తనం , తక్కువ కులం అని చూడడం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ యువజన సంఘల నాయకులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమని భావన అందరిలో కలగాలని,అక్కడక్కడ అసమానత భావాలు ఇంకా వుండడం దురదృష్టకరం అని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి హక్కులను తెలుసుకొని వాటికి అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. సమాజంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లనే స్వేచ్ఛగా జివిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్.ఐ మహమ్మద్, గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# త్రివిక్రమ్ మళ్లీ అదే ఫార్ములా వాడేస్తున్నాడా?



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ త్వరలో సూపర్ స్టార్ మహేష్ తో ఓ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కలయికలో అతడు ఖలేజా వంటి యాక్షన్ ఎంటర్ టైనర్ లు రూపొందాయి. ఈ రెండు సినిమాల్లో 'అతడు' కాస్ట్ ఫెయిల్యూర్ గా నిలవగా 'ఖలేజా' కూడా ఇదే తరహాలో ఫ్లాప్ అనిపించుకుంది. ఈ రెండు సినిమాల అనంతరం దాదాపు 11 ఏళ్ల విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి సినిమా చేయబోతున్నారు. వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ ఎస్. రాధాకృష్ణ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్నారు. బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటించనున్న ఈ మూవీ పూజా కార్యక్రమాలు రెండు నెలల క్రితమే లాంఛనంగా పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా? అని మహేష్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెట్స్ పైకి ఇంకా వెళ్లని ఈ మూవీ రిలీజ్ డేట్ ని మాత్రం మేకర్స్ ప్రకటించేశారు. 2023 ఏప్రిల్ 28న సమ్మర్ బరిలో దించేస్తున్నామంటూ రిలీజ్ డేట్ ని ప్రకటించేశారు. ఇదిలా వుంటే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని సెప్టెంబర్ 8 నుంచి హైదరాబాద్ లో ప్రారంభించబోతున్నారని తెలిసింది. అయితే ఇందు కోసం 'అరవింద సమేత' ఫార్ములాని వాడుతున్నాడట త్రివిక్రమ్. ఈ మూవీని ఫైట్ సీక్వెన్స్ తో ప్రారంభించిన విషయం తెలిసిందే. భారీ యాక్షన్ సీక్వెన్స్ తో ప్రారంభించాలని ప్లాన్ చేశాడట. ఇందు కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్ నేతృత్వంలో భారీ సెట్ ని నిర్మిస్తున్నారని తెలిసింది. ఈ భారీ సెట్ లో మహేష్ కొంత మంది ఫైటర్స్ పాల్గొనగా 'కేజీఎఫ్' ఫైట్ మాస్టర్స్ అన్బు - అరివుల నేతృత్వంలో భారీ యాక్షన్ సీక్వెన్స్ ని ప్రారంభ సన్నివేశంగా షూట్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిసింది. ఎన్టీఆర్ నటించిన 'అరవింద సమేత' రెగ్యులర్ షూట్ ని కూడా ఇదే తరహాలో ఫస్ట్ డే యాక్షన్ సీక్వెన్స్ తో ప్రారంభించడం విశేషం. ఫైట్ సీక్వెన్స్ షెడ్యూల్ పూర్తయ్యాక టీమ్ అంతా కామెడీ పార్ట్ ని పూర్తి చేసే పనిలో వుంటారట. ఈ మూవీలోని కీలక పాత్రలో మాజీ లవర్ బాయ్ తరుణ్ నటించనున్నాడని వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీనిక ఇసంబంధించిన అధికారిక ప్రకటన సెప్టెంబర్ ఫస్ట్ వీక్ లో వచ్చే అవకాశం వుందని తెలుస్తోంది. ఈ మూవీకి తమన్ సంగీతం అందిస్తుండగా పీఎస్ వినోద్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేస్తున్నారు.

# డాన్స్ లో చరణ్ తరువాతే ఎవరైనా: వైష్ణవ్ తేజ్



వైష్ణవ్ తేజ్ తాజాగా చిత్రంగా రూపొందిన 'రంగ రంగ వైభవంగా' సినిమా సెప్టెంబర్ 2వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించాడు. గిరీశాయ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో వైష్ణవ్ జోడీగా కేతిక శర్మ అలరించనుంది. హీరో .. హీరోయిన్ ఇద్దరూ కూడా తమ కెరియర్లో చేస్తున్న ఫస్ట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమా ఇది. తాజాగా 'ఆలీతో సరదాగా' షోలో పాల్గొన్న వైష్ణవ్ మాట్లాడుతూ తనకి సంబంధించిన అనేక విషయాలను అభిమానులతో పంచుకున్నాడు. అలీ ప్రశ్నలకు వైష్ణవ్ స్పందిస్తూ .. "నా సినిమాలకి సంబంధించిన కథల విషయంలో నేనే నిర్ణయాలు తీసుకుంటాను. 'ఉప్పెన' కథ ఒక్కటి మాత్రమే చిరంజీవిగారు విన్నారు. ఫస్ట్ సినిమా కథను చిరంజీవిగారి అంగీకారంతో చేయాలని నేను అనుకోవడం వలన ఆయన కథ విన్నారు అంతే. ఇక ఆ తరువాత నుంచి నా సినిమాల కథలను నేనే వింటూ వస్తున్నాను. కథ నచ్చినా .. నచ్చకపోయినా చెప్పేది నేనే. ఇక వేరేవారెవరూ ఈ విషయంలో జోక్యం చేసుకోరు. నాకు నచ్చిన కథలతోనే నేను ముందుకు వెళుతున్నాను. చిరంజీవిగారికి సినిమాల్లో 'ఖైదీ' .. 'బావగారూ బాగున్నారా' .. 'శంకర్ దాదా' .. 'స్టాలిన్' .. 'ఇంద్ర' .. 'ఠాగూర్' చాలా ఇష్టం.

పవన్ మామయ్య సినిమాల్లో 'తమ్ముడు ' .. 'బద్రి' .. 'ఖుషి' సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాలన్నీ కూడా నేను కల్యాణ్ మావయ్య ఇంట్లోనే చూశాను. చెబితే నమ్మరు 'తమ్ముడు' సినిమా ఓ 120 సార్లు చూశాను. ఆ సినిమాలో నాకు సీన్ బై సీన్ .. డైలాగ్ బై డైలాగ్ గుర్తుంది. డాన్స్ విషయానికి వస్తే చరణ్ డాన్స్ అంటే నాకు చాలా ఇష్టం. డాన్స్ విషయంలో నేను ఇంకా ప్రాక్టీస్ చేయవలసింది చాలా ఉంది. బాగా ప్రాక్టీస్ చేస్తే కెమెరా ముందు ఓ మాదిరిగా చేస్తానేమో. చరణ్ చేసిన సినిమాల్లో 'ఆర్ ఆర్ ఆర్' న.. 'మగధీర' సినిమాలంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్య చేసిన సినిమాల్లో 'సుప్రీమ్' .. 'సోలో బ్రతుకు సో బెటర్' .. 'సుబ్రమణ్యం ఫర్ సేల్' సినిమాలు నాకు నచ్చుతాయి. బన్నీ సినిమాల్లో 'హ్యాపీ' .. 'ఆర్య' .. 'పుష్ప' సినిమాలను ఇష్టపడతాను. భవిష్యత్తులో ఒకవేళ అన్నయ్యతో కలిసి సినిమా చేయవలసి వస్తే యాక్షన్ కంటెంట్ కి ఎక్కువ ప్రాధాన్యతనిస్తాను. మా ఇద్దరికీ యాక్షన్ ఎక్కువగా సెట్ అవుతుందని భావిస్తాను" అంటూ చెప్పొచ్చాడు.

# సెట్ లో స్వీట్ డాటర్ తో మహేష్..ఫ్యాన్స్ ఫిదా!



సూపర్ స్టార్ మహేష్ డాన్స్ ఇండియా డాన్స్ షోకి డాటర్ సితారతో కలిగి అతిధిగా వెళ్తోన్న సంగతి తెలిసిందే. మహేష్ తొలిసారి బుల్లి తెర రియాల్టీ షోకి వెళ్లడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అదీ సితారతో హాజరవ్వడం అభిమానుల్లో మరింత జోష్ ని నింపుతుంది. ఆ ఇద్దర్ని ఎప్పుడు చూస్తావా? అని ఒకటే ఎగ్జైట్ వెంట్ తో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే షోకి సంబంధించిన ప్రోమో ఒకటి వైరల్ గా మారింది. అందులో మహేష్-సితార ని గ్రాండ్ గా వెల్కమ్ చేసారు. రెడ్ కార్పెట్ పై తండ్రి-తనయులు నడుచుకుంటూ వస్తోన్న వైనం అభిమానుల్ని ఓ రేంజ్ లో ఆకట్టుకుంటుంది. నాకు తెలిసి డాన్స్ అనేది సెలబ్రేషన్. మా అమ్మాయితో ఈ షోకి రావడం నిజంగా చాలా ఆనందంగా ఉందంటూ మహేస్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఇక సితార లో డాన్సింగ్ ట్యాలెంట్ గురించి చెప్పాల్సిన పనిలేదు. షోలో సితార సైతం దుమ్ముదులిపేసినట్లు ప్రోమో చూస్తేనే అర్థమవుతుంది. మహేష్ ఫుల్ హ్యాండ్స్ టీషర్ట్.. బ్లాక్ ఫ్యాంట్ లో కనిపిస్తున్నారు. సితార ఔట్ ఫిట్ లో మెరుపులతో మురిపిస్తుంది. ప్రోమో చూస్తుంటే సితార కోసమే మహేష్ వచ్చినట్లు కనిపిస్తుంది. డాన్స్ పై తన ప్రేమనంతటిని షోలో సితార చూపించి ఉండొచ్చు. మహేష్ గారాల పట్టి సితార. అచ్చం మహేష్ తల్లి పోలిక అంటూ తెగ మురిసిపోతారు ప్రిన్స్. మరి ఆ తల్లి కోరికని మహేష్ ఎలా కాదనగలడు. సితారతో కలిసి హాజరవుతున్న తొలి షో కూడా ఇదే కావొచ్చు. గతంలో సితార మహేష్ని సోషల్ మీడియా ఏదికగా కొన్ని ఇంటర్వ్యూలు చేసింది. అవి నెట్టింట జోరుగా వైరల్ అయ్యాయి. మరి ఈ రియాల్టీ డాన్స్ షోలో ఎలాంటి ప్రత్యేకతలున్నాయో చూడాలి. ప్రస్తుతం మహేష్ తన 28వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. త్రివిక్రమ్ దర్శకత్వం వహించనున్న సినిమా సెప్టెంబర్ రెండవ వారంలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ ఖాళీ సమయాన్ని మహేష్ పూర్తిగా ఫ్యామిలీకే కేటాయించారు. అలా వీలు కుదరడంతోనే? డాన్స్ ఇండియా ఇండియాన్స్ కి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.

# 'ఉప్పెన' డైరెక్టర్ కు లైన్ క్లియర్ అయినట్టేనా?



పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా పరిచయమైన మూవీ ఉప్పెన. మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ లు సంయుక్తంగా నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీ ద్వారా స్టార్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సాన దర్శకుడిగా పరిచయమైన విషయం తెలిసిందే. తొలి చిత్రంతో రూ. 100 కోట్ల క్లబ్ లో చేరి సరికొత్త రికార్డుని సొంతం చేసుకున్న బుచ్చిబాబు పరిశ్రమ వర్గాల దృష్టిని ఆకర్షించాడు. ఇదే సమయంలో మైత్రీ సంస్థ ఈ దర్శకుడితో మరో సినిమాకు అగ్రిమెంట్ చేయించుకోవడం విశేషం. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత బుచ్చిబాబు స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఓ భారీ స్పోర్ట్స్ డ్రామాని శ్రీకాకుళం నేపథ్యంలో తెరకెక్కించాలని ప్లాన్ చేశాడు. పెద్ది పేరుతో అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని ప్లాన్ చేశాడు. ఎన్టీఆర్ కు కథ కూడా వినిపించాడు. అయితే వరుస ప్రాజెక్ట్ ల కారణంగా ఎన్టీఆర్ ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని విషయం తెలిసిందే. గత ఏడాది కాలంగా ఇదే స్క్రిప్ట్ పై వర్క్ చేస్తూ వచ్చిన బుచ్చిబాబు ఫైనల్ గా పూర్తి స్క్రిప్ట్ ని ఇటీవల యంగ్ టైగర్ ఎన్టీఆర్ కు వినిపించాడట. రీసెంట్ గా ఫైనల్ డ్రాఫ్ట్ ని ఫినిష్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు ఫుల్ బౌండ్ స్క్రిప్ట్ తో ఎన్టీఆర్ ని కలిసి పూర్తి స్థాయిలో నరేట్ చేశాడట. ఫైనల్ డ్రాఫ్ట్ బుచ్చిబాబు నరేషన్ నచ్చడంతో ఫైనల్ గా ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల దర్శకుడు బుచ్చిబాబు గురువు సుకుమార్ కూడా పలు సూచనలు చేశారట. ఆయన సూచనలు సలహాలు స్వీకరించిన బుచ్చిబాబు .. ఎన్టీఆర్ ని ఒప్పించే తరహాలో మార్పులు చేర్పులు చేసి ఫైనల్ డ్రాఫ్ట్ ని పూర్తి చేశాడట. ఆ మార్పులు ఎన్టీఆర్ కు నచ్చాయని వెంటనే సినిమా చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారని తెలిసింది. త్వరలో ఎన్టీఆర్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ డైరెక్షన్ లో తన 30వ ప్రాజెక్ట్ ని చేయబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన మూడు షెడ్యూల్స్ పూర్తయిన తరువాత బుచ్చిబాబు సినిమాని పట్టాలెక్కిస్తారట. ఈ రెండు సినిమాల తరువాతే అంటే 2023 మిడాఫ్ లో ప్రశాంత్ నీల్ మూవీని స్టార్ట్ చేస్తాడట. అంతే కాకుండా కొరటాల శివ బుచ్చిబాబు సినిమాలని 2023 2024 లో బ్యాక్ టు బ్యాక్ రిలీజ్ చేయాలని ఎన్టీఆర్ ప్లాన్ చేసుకుంటున్నాడని తెలిసింది.






# ఫైనల్ గా మాస్ మహారాజ్ "ధమాకా" నుంచి సాలిడ్ అప్డేట్.!




టాలీవుడ్ లో ఎనర్జీ కి కేరాఫ్ అడ్రెస్ మాస్ మహారాజ రవితేజ. మరి తాను ఇపుడు జెట్ స్పీడ్ లో కంప్లీట్ చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు త్రినాథరావు నక్కిన తో ప్లాన్ చేసిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "ధమాకా" కూడా ఒకటి. మరి దీనిపై మంచి అంచనాలు నెలకొనగా రీసెంట్ గా ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ కూడా ఆకట్టుకుంది. ఇక మేకర్స్ అయితే ఈ సినిమా అసలు ఎలా ఉండబోతుందో అనే దానికి చిన్న గ్లింప్స్ ని అయితే రిలీజ్ చెయ్యడానికి ఫిక్స్ చేశారు. మరి ఈ గ్లింప్స్ ని రేపు ఆగస్ట్ 31న సాయంత్రం 5 గంటల 1 నిమిషానికి రిలీజ్ చేస్తున్నట్టుగా సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. మరి ఈ పోస్టర్ లో అయితే హీరోయిన్ శ్రీ లీల తో రవితేజ కెమిస్ట్రీ మరింత ఆసక్తిగా కనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి అయితే భీమ్స్ సంగీతం అందిస్తుండగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989